మా కలం - సామాన్యుడి బలం

స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక





Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY

AP State General Secretary
MALAMAHANADU

AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944

vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 111 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | సోమవారం 21 ఏప్రిల్ 2025 | వెల : 2-00




## నేను మర్యాదగా మాట్లాడే మూడ్‌లో లేను

- జమ్ము సీఎం ఒమర్ అబ్దుల్లా అసహనం
- పరుష పదజాలం ఉపయోగించినందుకు ఎక్స్‌క్యూజ్ చేయాలని,
- జమ్ము నుంచి ఢిల్లీకి బయలుదేరిన విమానం దాదాపు మూడు గంటల పాటు గాల్లోనే చక్కర్లు

2

### తెలుగుజాతి అభ్యున్నతికి

# పునరంకితమవుతా

- 2047నాటికి ప్రపంచంలోనే శక్తిమంతంగా ఉండాలి
- రాష్ట్రాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి
- నాటి 'జన్మభూమి'తో సమాజంలో ఎంతో మార్పు
- నేటి పీ-4తో స్వర్ణ కుటుంబాలుగా మార్చే యత్నం
- స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారం
- ప్రజల భవిష్యత్ కలల సాకారానికి నిరంతరం కష్టపడతానని మాటిస్తున్నా
- జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన అందరికీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు



స్వర్ణసాగరం అమరావతి

తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు చెప్పిన అందరికీ ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అందరికీ ధన్యవాదాలు చెప్పారు. " మీ అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఈ ప్రయాణం లో తోడుగా నిలిచిన మీ అందరికీ కృతజ్ఞతలు. 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో అండగా ఉన్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. నాలుగోసారి సీఎంగా అవకాశమిచ్చినందుకు మీ అందరికీ రుణపడి ఉంటా. ప్రజల ఆకాంక్షలు సాకారం చేసేందుకు నిరంతరం కష్టపడతా. రాష్ట్రాభివృద్ధికి, తెలుగు ప్రజల అభ్యున్నతికి పునరంకితమవుతా. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగువాళ్ల రక్తంలోనే ఉంది. భవిష్యత్తులో మనమంతా తిరుగులేని విజయాలు -

మిగతా3లో



### అమెరికాలో భారతీయులకు

# కొత్త టెన్షన్

- సంచలనంగా మారిన నివేదిక!
- అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవే
- ఇక, భారతీయుల దుస్థితి మాత్రం మరింత దారుణంగా ఉంది
- భారతీయుల వీసాలే ఎక్కువ సంఖ్యలో రద్దు అవుతున్నాయి
- అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారు



## ఆయనకు అప్పీల్ చేసుకునే హక్కు లేదు

- 2019 జూన్‌లో ఐసీజే భారత్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తూ జాదవ్‌కు కాన్సులర్ యాక్సెస్ హక్కును కల్పించాలి
- ఈ కేసులో జాదవ్‌కు విధించిన మరణశిక్షను పునఃసమీక్షించాలి
- 2023 మేలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుకు నిరసనగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్నారని ఆరోపిస్తూ సైనిక కోర్టులు కొందరిని దోషులుగా నిర్ధారించాయి.

2



## జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

- వరద బీభత్సంతో భయానక వాతావరణం
- రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వాన
- వర్షాల కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు మృతి
- ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం
- విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల




- మంత్రి నారా లోకేష్
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే.
- మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ద్వారా మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్నాం
- 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నోటిఫికేషన్ విడుదల చేశాం
- ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు

స్వర్ణసాగరం అమరావతి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నవారికి ఏపీ ప్రభుత్వం పండుగ లాంటి శుభవార్త తెలిపింది. ఏపీ ప్రభుత్వం ఆదివారం ఉదయం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ ఫైలుపైనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఇవాళ చంద్రబాబు 75వ జన్మదినోత్సవం సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులకు ఈ తీపి కబురు చెప్పింది. దానిలో భాగంగా ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మీడియాతో మాట్లాడారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల ద్వారా మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని

- మిగతా3లో



## పదో తరగతి విద్యార్థి పాట్లు

- నా ప్రేమ మీ చేతిలో ఉంది..
- మీరు పాస్ చేయకపోతే అంతేసంగతి..
- నన్ను పాస్ చేయకపోతే.. మా అమ్మానాన్న నన్ను కాలేజీకి పంపించరు

2

## నితీష్‌ది కుర్చీల గోల.. వారిది అవకాశవాద కూటమి

- నితీష్ కుమార్ కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారు
- ఈ ఏడాది చివర్లో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- "నితీష్ కుమార్, బీజేపీ మధ్య పొత్తు అవకాశవాద పొత్తు
- ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు.
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



### అనుమతులు లేకుండా

# అక్రమ ఇసుక రవాణా

- తెరచాటున బడా నేతలు.. • ఏర్పేడు శ్రీకాళహస్తి సరిహద్దుల్లో సైఖతం
- సెలవు దినాల్లో మరింత విచ్చలవిడిగా తరలింపు
- సరిహద్దు బూచీగా చేతులెత్తేస్తున్న ఏర్పేడు శ్రీకాళహస్తి రెవెన్యూ శాఖ
- అక్రమార్కులకు కోట్లు కూడబెడుతున్న ఖనిజ సంపద

స్వర్ణసాగరం ఏర్పేడు



శ్రీకాళహస్తి ఏర్పేడు మండలాల సరిహద్దుల్లో స్వర్ణముఖి నది ముసలి పేడు బ్రిడ్జి దగ్గర కొందరు ఇసుకా సూరులు రాత్రింబవళ్లు యదేచ్ఛగా జేసిబి భారీ వాహనాలతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ ద్వారా నియమ నిబంధనలుసూచించినప్పటికీ వాటిని ఖాతర్ చేయకుండా అక్రమార్కులు కొందరు ఇసుకను తోడేస్తున్నారు. ముఖ్యంగా సెలవు దానాల్లో ఇసుకా సూరులు మరింతగా బరితెగిస్తూ, ఖనిజ సంపదను కొల్లగొడుతూ, కాసులు గడిస్తున్నారు. ఈ కారణంగా భూగర్భ జలాలు దెబ్బతింటాయన్న భయాందోళనలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిత్యం ఇదే పరిస్థితి కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. దీని వెనుక బలమైన రాజకీయ నాయకులు ఉండడంతో వీరి వ్యాపారం పుష్కలంగా సాగుతుంది. అయితే తమకు అనుమతులు ఉన్నాయని పైకి చెప్పుకుంటున్నారు. ఈ విషయమై ఏర్పేడు శ్రీకాళహస్తి తహసిల్దార్లను వివరణ కోరగా ముందుగా ఎలాంటి అనుమతులు ఏమీ లేవన్నారు. వాస్తవ విషయాలను స్థానిక రెవిన్యూ అధికారి ద్వారా విచారణ చేయిస్తామని తెలిపారు. తరువాత సరిహద్దులు తమవికావంటే.. తమవికావని ఒకరిపై ఒకరు చెప్పుకోవడం గమనార్హం.

# చంద్రబాబు.. ఓ నిత్య విద్యార్థి



- ఉపసభాపతి రఘురామకృష్ణ రాజు
- ఆయన సమయపాలనతో ఒకరిద్దరికి ఇబ్బంది కలిగినా.. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్‌లో ఎంతో మేలు జరుగుతుంది
- చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి, రెండు పుస్తకాలను జయప్రద ఫౌండేషన్ ప్రచురించింది

స్వర్ణసాగరం అమరావతి

ఏదైనా కొత్త విషయాన్ని చిన్న కుర్రాడు చెప్పినా.. శ్రద్ధగా వింటూ టైమ్ మర్చిపోయి, నిత్య విద్యార్థిగా సీఎం చంద్రబాబు నేర్చుకుంటారని ఉపసభాపతి రఘు రామకృష్ణ రాజు అన్నారు. ఆయన సమయపాలనతో ఒకరిద్దరికి ఇబ్బంది కలిగినా.. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్‌లో ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఆయన ఆదర్శ రాజకీయవేత్త అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా అసెంబ్లీ కమిటీ హాల్‌లో రెండు పుస్తకాలను రఘురామకృష్ణరాజు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు. చంద్రబాబు తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన ప్రసంగాలకు సంబంధించి, రెండు పుస్తకాలను జయప్రద ఫౌండేషన్ ప్రచురించింది. పుస్తకాలను తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు, రచయిత విక్రమ్ పూల రూపొందించారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్

- మిగతా3లో

# ఆయనకు అప్పీల్ చేసుకునే హక్కు లేదు : పాకిస్థాన్

గూఢచర్యానికి పాల్పడినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటూ పాకిస్థాన్ జైల్లో మగ్గుతున్న భారత నౌకాదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాదవ్‌కు అనుకూలంగా 2019లో అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో ఓ లొసుగును పాకిస్థాన్ వాడుకుంటోంది. ఆ తీర్పులో అంతర్జాతీయ న్యాయస్థానం సూచించినట్లుగా అతడికి అప్పీల్ చేసుకునే హక్కు ఇవ్వలేదని అంటోంది. 2019 జూన్‌లో ఐసీజే భారత్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తూ జాదవ్‌కు కాన్సులర్ యాక్సెస్ హక్కును కల్పించాలని తేల్చిచెప్పింది. ఈ కేసులో జాదవ్‌కు విధించిన మరణశిక్షను పునఃసమీక్షించాలని పాకిస్థాన్‌ను కోరింది. అప్పటివరకు ఉరిశిక్ష అమలు చేయొద్దని ఆదేశించింది. ఇదిలావుంటే 2023 మేలో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అరెస్టుకు నిరసనగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్నారని ఆరోపిస్తూ సైనిక కోర్టులు కొందరిని దోషులుగా నిర్ధారించాయి. దీనిని సవాలు చేస్తూ ఆ దేశ సుప్రీంకోర్టులో దాఖలైన కేసుపై ఇటీవల విచారణ జరిగింది. దోషుల తరపు న్యాయవాది సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు వాదనలు వినిపిస్తూ జాదవ్ కేసు గురించి



ప్రస్తావించారు. గూఢచర్యం ఆరోపణలు ఎదుర్కొంటున్న భారత పౌరుడు జాదవ్‌కు ఉన్న అప్పీలు హక్కు అల్లర్ల కేసుల్లో దోషులుగా తేలిన పాకిస్థాన్ పౌరులకు ఇవ్వలేదని అన్నారు. దీనిపై పాకిస్తాన్ రక్షణ మంత్రిత్వ శాఖ న్యాయవాది స్పందిస్తూ.. అప్పట్లో దేశ న్యాయవ్యవస్థలో ఉన్న లోపాన్ని గుర్తించి అంతర్జాతీయ న్యాయస్థానం జాదవ్‌కు కాన్సులర్‌తో మాట్లాడేందుకు అనుమతిస్తూ ఆ తీర్పును ఇచ్చిందని తెలిపింది. ఆ తీర్పు తర్వాత వియన్నా ఒప్పందానికి అనుకూలంగా చట్టాల్లో మార్పులు చేసినట్లు వెల్లడించింది.

ఇది పునఃసమీక్షకు మాత్రమే అవకాశం కల్పిస్తుందని చెప్పింది. ఇక 2023 అల్లర్ల కేసులో నిందితులుగా ఉన్న పౌరులు ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీల్ చేసుకునే హక్కును కల్పించే అంశంపై అటార్నీ జనరల్ మన్సూర్ ఉస్మాన్ అవాన్ అధికారులతో చర్చలు జరుపుతున్నారని, దీనికి రెండు రోజుల సమయం ఇవ్వాలని కోరినట్లు కోర్టు పేర్కొంది.

నావికాదళంలో విధులు నిర్వర్తించి కొంత కాలానికి పదవీ విరమణ చేసిన కుల్‌భూషణ్ జాదవ్ ఇరాన్‌లోని చాబహార్‌లో వ్యాపారం చేసేవారు. 2016లో ఇరాన్‌లో పాకిస్థాన్ ఏజెంట్లు ఆయనను అపహరించారు. ఆ తర్వాత బలూచిస్థాన్‌లోకి ఆయనను తీసుకొచ్చి అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. 2017 ఏప్రిల్‌లో గూఢచర్యం ఆరోపణలపై పాకిస్థాన్ మిలిటరీ కోర్టు ఆయనకు మరణశిక్ష విధించింది. ఈ అంశంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌లో ఉంటున్న జాదవ్‌ను పాక్ అపహరించిందని ఆరోపించింది. జాదవ్ మరణశిక్షను సవాల్? చేస్తూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. 2019లో దీనిపై దర్యాప్తు చేసిన ఐసీజే.. జాదవ్ భారత అధికారులతో మాట్లాడేందుకు వీలు కల్పించింది.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**స్వర్ణసాగరం శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు పేరున అర్చన, అభిషేకం చేయించారు. ఆ తరువాత ఆలయంలో పని చేసే మహిళా సెక్యూరిటీ, పారిశుధ్య కార్మికులకు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, బొజ్జల బృందమ్మ కలసి చీరలు పంపిణీ చేశారు. ఇక టీడీపీ పట్టణ అధ్యక్షుడు జి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్ లో నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం సుబ్బయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో గల అన్న క్యాంటీన్ వద్ద పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ దాదాపు వెయ్యి మందికి అన్నదానం చేశారు. పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహంలో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు. 18వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరే, ఉమేష్ రావు మోరే ఆధ్వర్యంలో జయరామరావు వీధిలో ప్రత్యేక ప్రతిభావంతుల చేత కేక్ కట్ చేయించారు. వారు చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 24వ వార్డు మాజీ కౌన్సిలర్ బీమల మునికృష్ణ, మిత్ర బృందం వి.సిద్దులయ్య, కె.అనుదీప్ (చిన్న),సుబ్బు, ఆర్.శ్రీనివాసులు, బి.నాదముని, టి. భరత్ కుమార్, ఆర్. రాజశేఖర్ ఆధ్వర్యంలో గాలిగోపురం







దగ్గర 75 కేజీల భారీ కేక్ కట్ చేశారు. అనంతరం రామసేతు సమీపంలో గల అన్నా క్యాంటీన్ దగ్గర పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నక్కల కాలువ వద్ద శ్రీకాళహస్తి పట్టణ మార్వాడిలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈయనతో పాటు పలువురు టీడీపీ నేతలు చంద్రబాబు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



# నితీష్‌ది కుర్చీల గోల.. వారిది అవకాశవాద కూటమి

**బక్సర్:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కేవలం కుర్చీ కోసమే పార్టీలు మారుతుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాష్ట్రంలో జేడీయూ–బీజేపీ కూటమిని 'అవకాశవాద' కూటమిగా పేర్కొన్నారు. బక్సర్‌లోని దాల్‌సాగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ఖర్గే ఆదివారంనాడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది చివర్లో బీహార్‌లో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. "నితీష్ కుమార్, బీజేపీ మధ్య పొత్తు అవకాశవాద పొత్తు. ఇది రాష్ట్ర ప్రజలకు మేలు చేసేది కాదు. నితీష్ కుమార్ కేవలం కుర్చీ (సీఎం సీటు)కోసమే పార్టీలు మారుతుంటారు. మహాత్మాగాంధీ హంతకుల ఐడియాలజీ కలిగిన వారితో ఆయన చేతులు కలిపారు" అని ఖర్గే విమర్శించారు. ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలను ఆయన ప్రస్తావిస్తూ, అభివృద్ధి అంశాలపై కంటే విభజన అంశాలపైనే ప్రభుత్వం ఎక్కువగా దృష్టి సారించిందని చెప్పారు. పార్లమెంటు సెషన్‌లో ఎక్కువ సమయం వక్ఫ్



బిల్లుపై చర్చతోనే నడిచిందన్నారు. హిందువులు, ముస్లింల గురించి మాట్లాడి ప్రజలను తప్పుదారి పట్టిస్తే ఓట్లు పడతాయనే అభిప్రాయంతో మోదీ, బీజేపీ నేతలు ఉంటారని, ఇక పనిచేయాల్సిన అవసరం ఏముందని ఖర్గే ప్రశ్నించారు.

**మోదీ ఇస్తామన్న ఆర్థిక ప్యాకేజీ ఏమైంది?**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏడాది క్రితం ఇచ్చిన వాగ్దానం ఏమైందని ఖర్గే నిలదీశారు. "2015 ఆగస్టు 15న బీహార్‌కు రూ.1.25 లక్షల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇస్తామని ప్రధాన మంత్రి ప్రకటించారు. ఆ సంగతేమిటని నితీష్ కుమార్‌ను రాష్ట్ర ప్రజలు నిలదీయాలి. మోదీ అబద్ధాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు" అని ఖర్గే విమర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను సభికులకు చూపించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమికి ప్రజలు ఓటు వేయాలని కోరుతూ ఖర్గే తన ప్రసంగాన్ని ముగించారు.

**నేషనల్ హెరాల్డ్ కేసుపై..**

నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్ గాంధీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవల ఛార్జిషీటు నమోదు చేయడాన్ని కూడా ఖర్గే ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా టార్గెట్ చేసేందుకే ఇలా చేశారని, తమ నాయకులు వీటికి బెదిరిపోరని, దేశం కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ తన ప్రాణాలను అర్పించారని అన్నారు. పేదలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని, మెరుగైన సమాజం కోసం వారెప్పుడూ ఆలోచించరని, కులం, మతం పేరుతో సమాజాన్ని విడగొట్టాలని చూస్తాయని విమర్శించారు. వక్ఫ్ బిల్లును ఆమోదించడం వెనుక మతపరమైన విభజనలు సృష్టించే కుట్ర ఉందని ఖర్గే ఆరోపించారు.

# అమెరికాలో భారతీయులకు కొత్త టెన్షన్

అగ్రరాజ్యం అమెరికా అంటేనే విదేశీయులకు భయం పుడుతోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇక, భారతీయుల దుస్థితి మాత్రం మరింత దారుణంగా ఉంది. భారతీయుల వీసాలే ఎక్కువ సంఖ్యలో రద్దు అవుతున్నాయి. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని తేలింది. వీసా రద్దు అంటూ భారతీయులకు మెయిల్స్ వస్తున్నాయి. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, విద్యార్థులు అక్కడే చదువుకున్నారు. చాలా ఏళ్లుగా అమెరికాలోనే ఓపీటీపై ఉద్యోగాలు చేస్తున్నారు. ఓపీటీ అంటే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైయినింగ్. దీని ప్రకారం అమెరికాలో తాత్కాలికంగా ఉద్యోగం చేయవచ్చు. ఇలా ఉద్యోగం చేస్తున్న వారి వీసాలే ఇప్పుడు అమెరికాలో ఎక్కువగా రద్దు అవుతున్నాయి. అయితే, ఈ వీసాల రద్దుకు మాత్రం కారణాలు స్పష్టం చెప్పడం లేదు. ఒక్క మెయిల్‌తో వీసాలను రద్దు చేస్తున్నారు. దీంతో, భారతీయులు గందరగోళం నెలకొంది. నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈ విషయంపై భారత విదేశాంగ






శాఖ నుంచి ఎటువంటి స్పందన లేదు. ఇక, చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే.

## పాకిస్థాన్‌లో హిందూ మంత్రిపై దాడి..
## ప్రజాప్రతినిధులపై దాడులు సరికాదన్న ప్రధాని



పాకిస్థాన్ లోని సింధ్‌కు చెందిన ముస్లిం లీగ్–నవాజ్ శాసనసభ్యుడు, మత వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ఖేల్ దాస్ కోహిస్తానీపై దాడి జరిగింది. ఈ విషయంపై పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ప్రజా ప్రతినిధులపై దాడులు ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై తాను కోహిస్తానీతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. సింధ్ ముఖ్యమంత్రి సయ్యద్ మురాద్ అలీ షా సైతం ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే హక్కు ఎవరికీ లేదని, దాడిలో పాల్గొన్న దుండగులను వెంటనే అరెస్టు చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అసలేం జరిగిందంటే.. హిందూ నేత అయిన ఖేల్ దాస్ కోహిస్తానీ పాకిస్థాన్ ముస్లిం లీగ్–నవాజ్ శాసనసభ్యుడిగా, మత వ్యవహారాల సహాయ మంత్రిగా పనిచేస్తున్నారు. సింధ్ రాష్ట్రంలో నిర్మించనున్న నూతన కాలువలకు ఇటీవల ఆయన ప్రణాళికను రూపొందించారు. అయితే దీనివల్ల తమకు నష్టం వాటిల్లుతుందని పేర్కొంటూ కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. శనివారం ఆయన సింధ్‌లోని తట్టా జిల్లా గుండా వెళ్తుండగా నిరసనకారులు సమాఖ్య ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన కాన్వాయ్‌పై కర్రలు, టమాటలు, బంగాళాదుంపలతో దాడి చేశారు. అయితే ఈ దాడిలో కోహిస్తానీకి ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు.

### కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో
## అభివృద్ధి పథంలోని యోజకవర్గం – వల్లూరు శ్రీనివాసులు


**కోవూరు, స్వర్ణసాగరం, ఏప్రిల్ 20:**



కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు నియోజక వర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతోందని తెలుగుదేశం పార్టీ బీసీ జిల్లా నాయకులు వల్లూరు శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా వల్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో బుచ్చి నగర పంచాయతీకి రెండు కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు వచ్చాయని తెలిపారు. కోవూరు చక్కెర కర్మాగారం సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మహిళల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఏర్పాటు చేసి, వారికి చికిత్స అందిస్తున్నారని ఆయన తెలిపారు. గ్రావెల్, ఇసుకలో అవినీతిని అరికట్టారని, పారదర్శ క పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. "వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియోజకవర్గ అభివృ ద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ఆమె నాయకత్వంలో కోవూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది," అని వల్లూరు శ్రీనివాసులు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వల్లూరు శ్రీనివాసులు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## పదో తరగతి విద్యార్థి పాట్లు

**బెంగళూరు:** పరీక్షల్లో పాసయ్యేందుకు విద్యార్థులు నానా తంటాలు పడుతుంటారు. కొందరు శ్రద్ధగా చదివి ఉత్తీర్ణులవుతారు. మరికొందరు ఏమీ చదవకుండానే పరీక్ష హాల్‌కు వెళ్లి.. సినిమా స్టోరీలు, ప్రేమ కథలు, తోచిందేదో రాసి ఆన్సర్ షీట్లను నింపేస్తారు. బరువు చూసైనా పాస్ మార్కులు వేస్తారేమోనని!. ఇక మరికొందరైతే తమది ఖాళీ బుర్ర.. ఎలాగైనా ఈ గండం నుంచి బయట పడేయాలని, మీకు ఎప్పుడూ రుణపడి ఉంటానని పరీక్ష పేపర్లు దిద్దేవారిని వేడుకుంటారు. ఇంకొందరైతే ఆన్సర్ షీట్లలో డబ్బులు పెట్టి.. తమను పాస్ చేయాలని బతిమిలాడుతూ ఉంటారు. అయితే ఇక్కడ ఓ విద్యార్థి మాత్రం.. తన ప్రేమ భవితవ్యం మీ చేతిలోనే ఉంది.. పరీక్షలో పాస్ చేసి నా లవ్‌ను గెలిపించండి అంటూ పరీక్ష పేపర్‌లో రాసి బతిలాడుకున్నాడు. ఈ ఘటన కర్ణాటకలోని బెళగావి జిల్లా చిక్కోడిలో జరిగింది. కర్ణాటకలో ఇటీవలే సెకండరీ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ అదేనండి పదో తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. ఉపాధ్యాయులు పేపర్లు దిద్దుతున్నారు. ఈ క్రమంలో ఓ ఆన్సర్ షీట్ దిద్దుతుండగా.. రూ.500 నోటు కనిపించింది. అందులో దయచేసి నన్ను పాస్ చేయండి. నా ప్రేమ ఇప్పుడు మీ చేతుల్లో ఉంది. నేను పరీక్షలో పాస్ అయితేనే.. ప్రేమలో కూడా పాస్ అవుతాను. మీరు నన్ను పాస్ చేస్తే డబ్బులు ఇస్తాను. నన్ను పాస్ చేయకపోతే.. మా అమ్మానాన్న నన్ను కాలేజీకి పంపించరు అని విద్యార్థి అని రాసుకొచ్చాడు. అది చూసిన టీచర్ ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టాడు. అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై స్పందిస్తున్న నెటిజన్లు 'పిల్లాడికి ఎంత కష్టం వచ్చింది'..' పాస్ చేసేయండి సార్.. పాస్ చేసేయండి'.. ' ప్రేమ కోసమై వలలో పడెనే పాపం పసివాడు' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఆ విద్యార్థితో పాటు చాలా మంది కూడా ఆన్సర్ షీటులో డబ్బులు పెట్టి.. పాస్ చేయమంటూ బతిమలాడటం గమనార్హం.



# గుజరాత్‌లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ బృందం

**అమరావతి**

రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తున్నారు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ..అమరావతిలో భారీ భవనాల నిర్మాణాల కోసం ముంబయి,ఢిల్లీలో పర్యటించారు...తాజాగా గుజరాత్ లో రెండు రోజుల పర్యటనకు వెళ్లారు మంత్రి నారాయణ... ఈ పర్యటనలో మంత్రి వెంట సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు,అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారధి,గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు ఉన్నారు.మొదటి రోజు ఉదయం అహ్మదాబాద్ చేరుకున్న మంత్రి బృందానికి గుజరాత్ రాష్ట్ర అధికారులు ఘన స్వాగతం పలికారు... అహ్మదా బాద్ నుంచి బస్సులో ఏక్తానగర్ చేరుకున్నారు.. ఏక్తానగర్ లో ప్రపంచంలోనేఅతిపెద్దదైన సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని పరిశీలించారు...597 అడుగుల ఎత్తుతో ప్రపంచలోనే అతి భారీ విగ్రహం నిర్మాణం ఏ విధంగా జరిగింది...ఎలాంటి సాంకేతికత ఉపయోగించారు...విగ్రహం తయారీలో ఎలాంటి నిర్మాణ సామాగ్రి ఉపయోగించారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు...ఆ తర్వాత స్థానిక అధికారులతో పాటు పటేల్ విగ్రహ నిర్మాణ సంస్థ అయిన ఎల్ అండ్ టీ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి సమాచారాన్ని మంత్రి బృందానికి వివరించారు...నర్మదా నది ఒడ్డున ఉన్న ఈ విగ్రహం నిర్మాణం అధ్యయనం ద్వారా అమరావతిలో నిర్మించదలచిన పలు విగ్రహాలపై ఒక స్పష్టత వస్తుందని భావిస్తున్నారు..అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం తో పాటు మరికొంతమంది ప్రముఖుల భారీ విగ్రహాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది...దాంట్లో భాగంగానే వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించింది మంత్రి బృందం...విగ్రహం పరిశీలనతో పాటు దానికి అనుగుణంగా నిర్మించిన మరిన్ని కట్టడాలను మంత్రి బృందం పరిశీలించింది. ఆ తర్వాత మధ్యాహ్నం ఏక్తానగర్ నుంచి అహ్మదాబాద్ శివారులోని గాంధీనగర్ జిల్లాలో ఉన్న గిఫ్ట్ సిటీని మంత్రి బృందం సందర్శించింది... దేశంలోనే మొదటి ఇంటర్నేషనల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సెంటర్ గా గిఫ్ట్ సిటీ ఉంది.మొత్తం 866 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గిఫ్ట్ సిటీలో ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్)తో పాటు అనేక సంస్థలు, కంపెనీలు ,బ్యాంకలు, ఫిన్ టెక్ సంస్థలు ఉన్నాయి. .గిఫ్ట్ సిటీని నేషనల్ హైవేస్ తో పాటు రైల్వే,మెట్రో రైల్వే లైన్ లకు కనెక్ట్ చేసారు...గిఫ్ట్ సిటీకి సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు అక్కడ కార్యకలాపాల గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా గుజరాత్ అధికారులు వివరించారు...గిఫ్ట్ సిటీలో ఉన్న ఆటోమేటెడ్ చెత్త సేకరణ విధానం,5.5 కిలోమీటర్ల పొడవుతో 8 సర్వీస్ లకు సంబంధించిన పైపులు వెళ్లే యుటిలిటీ టన్నెల్ ను మంత్రి బృందం పరిశీలించింది. గిఫ్ట్ సిటీ సందర్శన తర్వాత మంత్రి నారాయణ బృందం అహ్మదాబాద్ లోని యూనివర్శిటీని సందర్శించింది..ఈ యూనివర్శిటీ సహజ మరియు అభివృద్ధి చెందిన పర్యావరణం,సంబంధిత విభాగాలలో వివిధ కోర్సులను అందిస్తోంది..రాజధానిలో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన అంశాలపై యూని వర్శిటీ అధికారులతో మంత్రి బృందం చర్చించింది..ఇప్పటికే అమరావతిని బ్లూ - గ్రీన్ సిటీగా నిర్మించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది ప్రభుత్వం...మాస్టర్ ప్లాన్ కు తగిన విధంగా తీసుకోవలసిన చర్యలపై చర్చించారు... మొదటి రోజు చివర్లో మంత్రి



నారాయణ బృందం సబర్మతి రివర్ ఫ్రంట్ ను సందర్శించింది...అహ్మదాబాద్ లోని సబర్మతి నది ఒడ్డున అభివృద్ధి చేసిన ప్రాంతాన్ని రివర్ ఫ్రంట్ గా పిలుస్తారు. సబర్మతి నదీ తీర ప్రాంతం అభివృద్ధి కోసం గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేకంగా సబర్మతి రివర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ను కూడా ఏర్పాటుచేసింది.నదీ తీరాన్ని రక్షించడంతో పాటు పర్యావరణ హితంగా ఉండేలా ,ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా ఎంతో అద్భుతంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసింది. అమరావతి కూడా కృష్ణా నది ఒడ్డున నిర్మిస్తుండటంతో,రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించారు.. దీనికోసం సబర్మతి రివర్ ఫ్రంట్ ను ఏవిధంగా అభివృద్ధి చేసారనే దానిపై అధ్యయనం చేసారు..ముందుగా సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులు రివర్ ఫ్రంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. మొదటి రోజు పర్యటన ముగిసిన తర్వాత అహ్మదాబాద్ లోనే రాత్రికి బస చేసారు మంత్రి నారాయణ, అధికారులు.. రేపు (సోమవారం)ఉదయం స్పోర్ట్స్ సిటీని సందర్శిస్తారు...స్పోర్ట్స్ సిటీ సందర్శనలో భాగంగా నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంను మంత్రి బృందం సందర్శించనుంది.

# తెలుగు ప్రజల అభ్యున్నతికి పునరంకితమవుతా

-మొదటిపేజీ తరువాయి

సాధించాలి” అని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినం ఈ రోజు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణులు, ఆయన అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు సైతం వారు చేపట్టారు. ఈ నేపథ్యంలో యూరప్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు, ప్రముఖులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని ఆయన ఆకాంక్షించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. “నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటి వరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో,47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి,నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.ఇది ఎవరికీ



దక్కని అరుదైన గౌరవం అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపు లేకుండా పని చేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పని చేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం.మీ మద్దతుతో,మీ సహకారంతో,సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే.అందరికీ అవకాశాలు కల్పించేలా,ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను.ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన.‘థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ’ విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం. సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన ‘జన్మభూమి’ సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన ‘పీ4’తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పని చేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయి చేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ,విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు” అంటూ ట్వీట్ చేశారు.

# తిరుమల గోశాలలో ఏం జరుగుతోంది

**తిరుమల :** తిరుపతి శ్రీ వెంకటేశ్వర గో సంరక్షణశాల చుట్టూ రాజకీయ వివాదం రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతోంది. వైసీపీ నాయకుడు, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి..గత 3నెలల్లో టీటీడీ గోశాలలో 100కు పైగా గోవులు చనిపోయాయని ఆరోపించడంతో ఈ వివాదం మొదలైంది. అయితే గోవుల మరణాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, టీటీడీ నిర్లక్ష్యం కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు.గోశాల నిర్వహణలో లోపాలు, గోవులకు సరైన ఆహారం, వైద్య సంరక్షణ లేకపోవడం వల్లే ఈ మరణాలు సంభవించాయని భూమన ఆరోపించారు. అంతేకాక, గోశాల నిర్వహణ బాధ్యతలు అనుభవంలేని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్‌కు అప్పగించారని విమర్శించారు. అయితే భూమున కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించిన టీటీడీ వాటిని తోసిపుచ్చింది.గోశాలలో 100 గోవులు చనిపోయాయనే వాదనలను ఫేక్ న్యూస్ గా అభివర్ణించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న చనిపోయిన గోవుల ఫొటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవి కావని స్పష్టం చేసింది. అసలు భూమన ఈ విషయం ఎందుకు బయటకు చెప్పారనే దానిపై బీఆర్ నాయుడు వివరిస్తూ సస్పెండ్ అయిన మాజీ గోశాల అధికారి హరినాథ్ రెడ్డి ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని భూమున ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ వివాదం నేపథ్యంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, బోర్డు సభ్యుడు జి. భాను ప్రకాష్ రెడ్డి గోశాలను సందర్శించి, గోవులకు సరైన ఆహారం, వైద్య సదుపాయాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. గత మూడు నెలల్లో 40-43 గోవులు వృద్ధాప్యం, వ్యాధుల కారణంగా మరణించాయని..ఇది సహజమైనదని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు.అయితే ఈవో చెప్పిన గోవుల సంఖ్యపై భూమన మరోసారి సందేహం వ్యక్తం చేస్తూ టీటీడీ అధికారులు, ఛైర్మన్, సీఎం చంద్రబాబు ఇచ్చిన సమాచారం వైరుధ్యంగా ఉందని విమర్శించారు. దీనిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు మరోసారి స్ట్రాంక్ కౌంటర్ ఇచ్చారు. ఆనాటి ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భూమన కూటమి ప్రభుత్వంపై బురదచల్లే కార్యక్రమం చేస్తున్నాడని మండిపడ్డారు.అసలు హరినాథ్ రెడ్డి అన్నింటికి తెగించి భూమనకు సమాచారం ఇవ్వడం, దాన్ని వైసీపీ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ చేయడంతో విస్తృతంగా ప్రచారం చేయడం వెనుక అనేక ఆసక్తికరమైన విషయాలు దాగున్నాయట. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకాగానే టీటీడీని సమూళంగా ప్రక్షాళన చేయాలని భావించి వెంటనే చర్యలు చేపట్టింది.అందులో భాగంగా శ్రీవారి గోశాలపై విజిలెన్స్ విచారణ జరిపించింది. దీంతో నివేదిక బయటకు వచ్చింది. టీటీడీలో జరిగిన అక్రమాలను వెలికి తీయడంతో పాటు భవిష్యత్ లో అలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవడంలో భాగంగా విజిలెన్స్ నివేదిక బయటకు రాబోతుందని తెలిసిన వెంటనే వైసీపీ నేతలు ముందుగా గోశాలపై ఆరోపణలు చేయడం



ప్రారంభించారంట. 100 ఆవులు చనిపోయినట్లు ప్రచారానికి తెరతీశారు. వైసీపీ సోషల్ మీడియా మొత్తం ఇలాంటి పోస్టులతోనే నిండిపోయిందట. గత ప్రభుత్వంలో టీటీడీలో జరిగిన దారుణాలు ఎక్కడ బయట పడతాయో అన్న భయంతో ముందుగానే రోడ్డెక్కి నిందలు వేస్తున్న వైసీపీ నేతల ప్రయత్నాల్లో భాగంగానే టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కూటమి సర్కార్ పై లేనిపోని నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాడని తెలుగు తమ్ముళ్లు ఆరోపిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆ నేరాలు ఘోరాలు జరిగాయని?అవన్నీ కూటమి సర్కార్ పై రుద్దే ప్రయత్నం భూమన చేస్తున్నాడని మండిపడుతున్నారంట. వైసీపీ హయాంలో చాలా చోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ అవినీతి చేసినట్లు విజిలెన్స్ నివేదికలో బయటపడిందట. అంతేకాదు గోవులకు నాసిరకం దాణా, కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీవాల ప్రాణాలను బలిగొన్నట్లు రిపోర్టులో ఉందట. ఇవన్నీ ఎక్కడ బయటపడి తమ మెడకు చుట్టుకుంటాయో అన్న అనుమానంతోనే భూమన ఫేక్ ఫోటోలతో టీటీడీ ప్రతిష్టే కాదు..కూటమి సర్కార్ పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అంతా టాక్ విన్పిస్తోంది. మరి గోశాల వివాదం ఇంతటితో ఆగిపోతుందా..మరిన్ని మలుపులు తిరుగుతుందా అనేది చూడాలి.

## మెగా డీఎస్సీ నోటీఫికేషన్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నోటిఫికేషన్ విడుదల చేశామని ప్రకటించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సుమారు 13,192 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎస్జీటీ , స్కూల్ అసిస్టెంట్‌తో పాటు 52 ప్రిన్సిపాల్, 273 పీజీటీ, 1718 టీజీటీ పోస్టులను రాష్ట్ర, జోన్ స్థాయి కోటాలో భర్తీ చేయనున్నాట్లు ప్రకటించారు.

ఎలా దరఖాస్తు చేసుకోవాలంటే...

అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అన్ని వివరాలు cse.ap.gov.in, apdsc.apcfss.in లో పొందుపరిచామని చెప్పారు. అప్లై చేసుకోవాలని భావించే అభ్యర్థులు ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. జూన్ 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు సీబీటీ విధానంలో ఈ పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. మెగా డీఎస్సీ -2025 పరీక్షకు సంబంధించిన పూర్తి సమాచారం, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, నోటిఫికేషన్, హెల్ప్‌డెస్క్ వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని లోకేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థులందరికీ మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ సజావుగా సాగడానికి మంత్రి నారా లోకేష్ వీడియో విడుదల చేశారు.

## చంద్రబాబు.. ఓ నిత్య విద్యార్థి

-మొదటిపేజీ తరువాయి

సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు’ పేరుతో రెండు సంపుటాలు ప్రచురించారు. 1995-2003, 2004-2014 మధ్య చంద్రబాబు ప్రసంగాలను సంపుటాలుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి అచ్చెన్నాయుడు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోజాకు జనసేన వార్నింగ్

**తిరుపతి :** తిరుమల గోశాల వివాదం రచ్చ రచ్చ అవుతోంది. గోవుల మరణాలపై వైసీపీ వర్సెస్ టీడీపీ యుద్ధమే జరుగుతోంది. భూమనకు మద్దతుగా గురువారం రోజా ఎంట్రీ ఇచ్చారు. అయితే, టీటీడీనో, టీడీపీనో విమర్శించకుండా పవన్ కల్యాణ్‌పైనే ఎక్కువగా అటాక్ చేస్తూ మైండ్ గేమ్ ఆడారు ఆర్కే రోజా. సనాతన ధర్మాన్ని కాపాడుతానని చెబుతున్న పవన్ కల్యాణే.. టీటీడీ అరాచకాలు, గోవుల మృతిపై సమాధానం చెప్పాలని నిలదీశారు. తిరుమల వెంకన్నతో పెట్టుకుంటే ఎవరికీ పుట్టగతులు ఉండవని.. పవన్‌కు కూడా ఇటీవలే ఈ విషయం అనుభవంలోకి వచ్చిందంటూ.. పరోక్షంగా మార్క్ శంకర్ ఘటనను ప్రస్తావిస్తూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు.తమ సేనానిని రోజా అన్నేసి మాటలు అంటుంటే జనసైనికులు ఊరుకుంటారా? ఆ పార్టీ సీనియర్ లీడర్ బొలిశెట్టి సత్యనారాయణ, జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్‌లు రంగంలోకి దిగారు. రోజాకు అర్థమయ్యే భాషలోనే ఘాటైన విమర్శలు చేశారు. గోశాల ఘటనపై భూమన కరుణాకర్‌రెడ్డి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు.కరుణాకర్‌రెడ్డి హారతి డ్రామా ఆడారని.. ఇప్పుడు గోవుల డ్రామా ఆడుతున్నారని జనసేన నేత బొలిశెట్టి సత్యనారాయణ మండిపడ్డారు. భూమాన వలన తిరుమల ప్రతిష్ఠ దిగజారిందన్నారు. గోశాలకు వెళ్లనివ్వడం లేదని కరుణాకర్ రెడ్డి అనడం పచ్చి అబద్ధమన్నారు. ఇక, రోజాను మాటలతో చెడుగుడు ఆడుకున్నారు బొలిశెట్టి. ఆర్కే రోజా.. ఆడా, మగా, హిజ్రా కూడా కాని.. నాల్గవ జాతికి చెందిన వ్యక్తి అంటూ ఫైర్ అయ్యారు. రోజా గతంలో దర్శనం టికెట్లు బ్లాక్‌లో అమ్ముకొని కోట్లు గడించారని విమర్శించారు. ఇప్పుడా దందా ఆగిపోవడంతో.. తిరుమలపై అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన విశాఖ కార్పొరేటర్, ఫైర్ బ్రాండ్ లీడర్.. మూర్తియాదవ్ మరింత రెచ్చిపోయారు. టీటీడీ ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల కొండపై అన్యమత ప్రచారానికి ఒడిగట్టారని విమర్శించారు. ఇప్పుడు గోశాల వివాదం తీసుకువచ్చి తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.రోజా.. చిత్తూరు చిత్రాంగి అని.. ఐరన్ లెగ్ లేడీ అంటూ మండిపడ్డారు మూర్తి యాదవ్. రోజా తన ఐరన్ లెగ్‌తో వైజాగ్ ఋషికొండ ప్యాలెస్‌కు గృహ ప్రవేశం చేశారని.. అది ఇప్పటికీ అలాగే ఉండిపోయిందని ఎద్దేవా చేశారు. నగరి ప్రజలు రోజా నడ్డి విరిచిన ఇంకా బుద్ధి రాలేదని అన్నారు. రోజా ఆ చిత్రాలలో నటించలేదని తిరుమలలో ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు మూర్తి యాదవ్.టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వైజాగ్ వాడు అంటూ చులకన చేసి మాట్లాడారని రోజాను తప్పుబట్టారు. వారం రోజులలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు బహిరంగ క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. రోజా సారీ చెప్పకపోతే.. ఆమెను వైజాగ్‌లో అడుగుపెట్టనివ్వమని సవాల్ చేశారు మూర్తి యాదవ్.

## అమాత్య... యోగం ఎప్పుడు

**విజయవాడ :** జనసేన నేత నాగబాబుకు మంత్రి పదవి అందనంత దూరంలోనే ఉంది. ఆయనకు అస్సలు మంత్రి పదవి వస్తుందా? రాదా? అన్నది అనుమానం ఇప్పుడు అందరిలోనూ బయలుదేరింది.



ఎమ్మెల్యే అయిన తర్వాత ఆయనకు మంత్రి పదవి వస్తుందని, పార్టీ కోసం కష్టపడిన నాగబాబుకు మంత్రి పదవి ఇవ్వడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదని పవన్ కల్యాణ్ బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన వారెవరైనా సరే పదవులు వస్తాయని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ చెప్పిన దాని ప్రకారం ఉగాది నాటికే నాగబాబు మంత్రి పదవి లభిస్తుందని చెప్పారు. అయితే ఉగాది వెళ్లిపోయినా ఇప్పటి వరకూ నాగబాబు మంత్రి పదవిపై ఊసే లేదు. పవన్ కల్యాణ్ చిన్న కుమారుడికి సింగపూర్ లో ప్రమాదం జరగడం, తర్వాత ఆయన వెన్ను నొప్పితో బాధపడుతుండటంతో పాటు కొన్ని సమస్యలతో నాగబాబు మంత్రి పదవి మరికొన్నాళ్లు వాయిదా పడినట్లు తెలిసింది. దీంతో పాటు చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి పదిహేడో తేదీ నుంచి ఐదు రోజుల పాటు యూరప్ పర్యటనలో ఉంటారు. చంద్రబాబు తన 75వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకునేందుకు వెళుతున్నారు. దీంతో పాటు వచ్చే నెల 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటన అమరావతిలో ఉండనుంది. అంటే మే మొదటి వారం వరకూ నాగబాబు మంత్రి పదవి గురించి ఆలోచన చేసే అవకాశం ఉండకపోవచ్చు. నాగబాబును పిఠాపురం నియోజకవర్గానికి పంపిన పవన్ కల్యాణ్ అక్కడ పరిస్థితులను చక్కబెట్టాలని భావిస్తున్నారని తెలిసింది. మంత్రి పదవిలో ఉంటే పిఠాపురంలో మరింతగా రాజకీయ ఇబ్బందులు ఎదురవుతాయన్న ఆలోచన కూడా పవన్ చేస్తున్నట్లు తెలిసింది. ఎమ్మెల్సీగా ఉండి పిఠాపురంలో అన్నీ చక్కబెట్టేందుకు నాగబాబు సేవలను ఉపయోగించుకుంటే మంచిదని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు కూడాచెబుతున్నాయి. అందుకే పవన్ కల్యాణ్ కూడా మంత్రి పదవి విషయంలో చంద్రబాబు వద్ద పట్టుబట్టడం లేదని, నిజంగా మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే వెంటనే చంద్రబాబుతో మాట్లాడి గవర్నర్ అపాయింట్ మెంట్ తీసుకుని ప్రమాణ స్వీకారం చేయించేవారంటున్నారు.. కుటుంబంలో ఇద్దం మంత్రివర్గంలో ఉంటే పార్టీని బలోపేతం చేయడం కుదరదని కూడా పవన్ కల్యాణ్ భావిస్తున్నారని అంటున్నారు. అందుకే నాగబాబుకు పిఠాపురం బాధ్యతలను అప్పగించి తాను జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. ఏమాత్రం పవన్ కల్యాణ్ కు ఆలోచన ఉన్నా వెంటనే మంత్రి పదవి విషయం చంద్రబాబు వద్ద ప్రస్తావించే వారంటున్నారు. దీంతో పాటు ఇప్పుడు మంత్రి వర్గ విస్తరణ జరిపితే చంద్రబాబుకు కూడా తలనొప్పిగా ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వస్తున్న నేపథ్యంలో నాగబాబుకు మంత్రి పదవి ఇప్పట్లో లేనట్లేనన్న ప్రచారం మాత్రం జనసేన లో బాగా వినపడుతుంది.

# ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు





**- వేమసాని శ్రీనివాసులు నాయుడు...**

స్వర్ణ సాగరం న్యూస్.దొరవారిసత్రం మండలం.ఏప్రిల్ 20

టిడిపి జాతీయ అధ్యక్షులు మరియు మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా దొరవారిసత్రం మండలం టిడిపి కార్యాలయంలో మండల అధ్యక్షులు శ్రీ వేమసాని శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన టిడిపి కుటుంబసభ్యులతో కలసి ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, ప్రధాన కార్యదర్శి పల్లంపర్తి మనోహర్ రెడ్డి, మండల అన్నీ గ్రామాల టిడిపి నాయకులు, టిడిపి మండల యూత్ వింగ్ సభ్యులు, ఆయకట్టు కమిటీ చైర్మన్ లు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**మండల కన్వీనర్ గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు**

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 20:

ఓజిలి బస్టాండ్ సెంటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు టిడిపి నాయకులతో కలిసి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్లో బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి చంద్రబాబు నాయుడుకు రెండు కళ్ళని పేర్కొన్నాడు. పేద,బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం సీఎం ఎంతో కష్టపడి పని చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్ని వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలియజేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని చెప్పారు. గతంలో జరిగిన అన్ని ఎన్నికలలో ఓజిలి మండల ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడుతున్నారని చెప్పారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉపాధ్యక్షుడు దువ్వూరు శ్రీనివాసరెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూచివాడ పవిత్ర రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు కిరణ్ నాయుడు, నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, దారా అంకయ్య, షేక్ రఫీ, కొండూరు పురుషోత్తమరాజు, కార్తీక్ రాజు, నాగయ్య, బాబు నాయుడు, నరేష్, శంకర్ రాజు, కొండూరు సుబ్రమణ్యం రాజు, మధుసూదన్, భీమవరం ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 24నభారత సాంస్కృతిక సహాకార స్నేహా సంఘంమహాసభ



నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

భారత సాంస్కృతిక సహాకార స్నేహ సంఘం నెల్లూరు జిల్లా మహాసభ 24.ఉదయం 10గం. లకు నెల్లూరు మాగుంట లే అవుట్ లోని చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నందు జరుగుతుంది.ఈ మహాసభ లో ఇ టీవల ఉగాది పురస్కారం అవార్డు అందుకొన్న నెల్లూరు జిల్లా ప్రముఖలు ఆచార్య మాడ బూసి సంపత్ కుమార్ డైరెక్టర్ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నెల్లూరు, టేకు మల్ల. వెంకటప్పయ్య, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ఈత కోట సుబ్బారావు, దానం అంకయ్య,ప్రముఖ హాస్య నటులు దోర్నాల హరిబాబు, ప్రముఖ మ్యాజిక్ కళాకారులు మాధవరావుకు సన్మానం చేస్తారు, వార్షిక నివేదిక తో పాటు నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక నిర్వహిస్తారు. మహాసభలో అనేక మంది ప్రముఖులు, ఇస్కఫ్ కార్యకర్తలు, అభిమానులు, రచయితలు, కళాకారులు, పాల్గొంటారు. ఈ మహాసభలో అందరు పాల్గొని జయప్రదం చేయాలని ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ వి రమేష్ బాబు, కార్యదర్శి వి. రామచంద్రమూర్తి కోరారు ఇస్కఫ్ లో చేరికలు నెల్లూరు కు చెందిన పలువురు మహిళలు శనివారం ఇస్కఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ వి రమేష్ బాబు, కార్యదర్శి వి, రామచంద్ర మూర్తి సమక్షంలో ఇస్కఫ్ చేరారు

## 21ఇందుకూరుపేటలో ప్రత్యేక ఆధార్ కేంద్రాల ఏర్పాటు

### సద్వినియోగంచేసుకోవాలని ఎంపీడీవో వినతి

స్వర్ణసాగరం ఏప్రిల్ 20

జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని కొత్తూరు పున్నూరు, ముదివర్తి పాలెం సచివాలయాలలో ఉదయం 10 గంటల నుంచి ఆధార్ కార్డ్ లేనటువంటి పిల్లలు నమోదు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో తెలియజేశారు. ఇతర వివరాలకు సంబంధిత సచివాలయ కార్యదర్శులను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు

## ఉత్సాహంగా క్రికెట్ పోటీలు ప్రారంభం



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

మండలం లోనికోడూరు పంచాయతీలోని చెన్నపల్లి పాలెం, జిల్లా పరిషత్ హై స్కూల్ లో,బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో, ఆయన 135 వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మహాలక్ష్మి పురం ప్రిమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు,ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ ఊటుకూరు శ్రీనివాసులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా క్రికెట్ టీమ్ ప్రతినిది ఊటుకూరు.ధర్మదేవ్, ఈ క్రికెట్ క్రీడా పోటీల ప్రాధాన్యతను తెలిపారు. ఇటీవల అధిక సంఖ్యలో యువత బెట్టింగ్ యాప్ లతో పెడమార్గం పట్టి వ్యసనాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని ధర్మదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు, సాధ్యమైనంతవరకు బెట్టింగ్ యాప్ ల నుంచి యువతను సన్మార్గంలో మళ్లించేందుకు ఈ క్రికెట్ పోటీలపై ఆసక్తి కలిగిస్తున్నట్లు తెలిపారు,ప్రధానంగా నాలుగు టీములు ఇందులో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ క్రీడా పోటీల నిర్వహణకు స్థానిక దాతలు సహకరించినట్లు చెప్పారు. విజేతలకు మొదటి బహుమతి రూ15000రెండవ బహుమతి 5000 గా ప్రకటించారు. దాతల సహాయానికి క్రికెట్ టీం నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ప్రాంతానికి చెందిన పలువురు యువకులు ఈ క్రికెట్ పోటీలలో పాల్గొనేందుకు ముందుకు రావడం శుభ పరిణా మన్నారు,ఎంతో సదుద్దేశంతో యువతను గాడిలో పెట్టే ప్రయత్నంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చింత సుమన్, కైలాసం రాజా, అవినాష్, కాయల సురేష్, నాగేంద్ర ,శ్యామ్ కుమార్ దయాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీ జ్వాలాముఖి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 20

మండలంలోనివరిగొండ గ్రామం లోని శ్రీ జ్వాలాముఖి అమ్మ వారి ఆలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు , రాష్ట్రంలో కూటమి పాలన సజావుగా జరగాలని శక్తి మాతను ప్రార్థించారుపూజా కార్యక్రమం నిర్వహించి, ప్రసాదాలు, పంపిణి చేశారు. స్థానిక నేత కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చిన్న బాబి రెడ్డి ) ఆధ్వర్యంలో వరిగొండ గ్రామ నాయకులు అందరూ పాల్గొని జయప్రదం చేసినారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ఏర్పేడు స్వర్ణ సాగరం :-

శ్రీకాళహస్తి నియోజకవర్గం,ఏర్పేడు మండలం,రాజులపాలెం గ్రామానికి చెందిన మస్తాన్ నాయుడు కుమార్తె గీతికా సాయి మరియు గౌతం వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఏర్పేడు మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో కిరణ్ నాయుడు, సురేష్ నాయుడు, మాజీ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్,నియోజవర్గ యువత అధ్యక్షుడు శ్రీవారి సురేష్,రాజేష్, సూర్య రెడ్డి,కేసీఆర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

**రాజుపాలెంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు**

**కురుగొండ మాజీ పిఎస్ఎస్ అధ్యక్షులు ఎద్దుల ధనంజయ రెడ్డి,**

**సాగునీటి సంఘం అధ్యక్షులు శ్రీపతి ఏడుకొండలు, అలిమిలి మల్లికార్జున్ రెడ్డి**

స్వర్ణ సాగరం ఓజిలి ఏప్రిల్ 20:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాధ్యమని కురుగొండ మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల ధనంజయ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను సాగునీటి సంఘం అధ్యక్షులు శ్రీపతి ఏడుకొండల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో కురుగొండ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు ఎద్దుల ధనంజయ రెడ్డి, అలిమిలి మల్లికార్జున్ రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ముందుగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలు అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినదని తెలిపారు. రాష్ట్రంలో అమరావతి రాజధాని, రైతులకు పోలవరం వంటి ఎన్నో ప్రయోజనాత్మక పనులను ముఖ్యమంత్రి చేస్తున్నారని కొనియాడారు. సులూరుపేట నియోజకవర్గంను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారన్నారు. నిత్యం ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలియజేశారు. రాజుపాలెం గిరిజన కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డులను గిరిజనులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు శ్రీపతి ఏడుకొండలు, గోపాల్ రెడ్డి, అలిమిలి మల్లికార్జున్ రెడ్డి, గిరిజనులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు ఎంతో మేలు జరుగుతుంది



**పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు,**

**ఎమార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం**

స్వర్ణ సాగరం ఓజిలి, ఏప్రిల్ 20:

ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మార్పీఎస్ నాయకులు, మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షుడు ఓజిలి నారాయణ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ జరగడంతో ఓజిలి బస్టాండ్ సెంటర్ లో పీఎం నరేంద్ర మోడీ, మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటాలకు మాదిగ సోదరులు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మాదిగల సంక్షేమంకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కట్టుబడి వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో సహాయ సహకారాలు అందించాలని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలను వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మున్నూరు శ్రీనివాసులు, కంటేపల్లి చెంచు కృష్ణయ్య, మస్తానయ్య, రాగయ్య పాల్గొన్నారు.

స్వర్ణసాగరం



# "తవణంపల్లెలో పండుగలా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.."



స్వర్ణసాగరం తవణంపల్లె ఏప్రిల్-20

పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా "పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్" హాజరయ్యారు. తవణంపల్లె మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, ప్రజల సమక్షంలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ 75 కేజీల భారీ కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకుని సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మురళీమోహన్ పాల్గొని అన్నదాన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. "నారా చంద్రబాబు నాయుడు శ్రమ, నిబద్ధత, దూరదృష్టి కలిగిన నాయకుడని, ఆయన కృషితోన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువతకు అవకాశాలు కల్పించడంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిది," అని పేర్కొన్నారు. "చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని వేడుకలుగా కాకుండా సేవా దృక్పథంతో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మధు కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌదరి, కొండ్రాజుకాలువ సర్పంచ్ పరంధామ నాయుడు మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

నారావారి పల్లె లాంటి మారుమూల గ్రామంలో పుట్టిన సామాన్యుడు , తిరుగులేని శక్తిగా మారి, ఐదు దశాబ్దాలు ప్రజల మనసులు గెలిచిన రాష్ట్ర భవిష్యత్తు తరాల కోసం కృషిచేసిన శ్రామికుడు నవ్యాంధ్ర నిర్మాత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన శుభాకాంక్షలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగింది. మడకశిర పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు ,పాలు, బ్రెడ్లను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు తరాల కోసం కృషిచేసిన శ్రామికుడు ,నదుల అనుసంధానం, కొన్ని వందల పెట్టుబడులు, కొన్నివేల సంస్కరణలు, లక్షల్లో ప్రపంచానికి సాంకేతిక నిపుణులను అందించిన దార్శనికుడు, వందల్లో నేతలను తయారుచేసిన అధినాయకుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తార్ సాబ్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ కౌన్సిలర్లు రాజా, ఉమాశంకర్, హనుమంతు, శ్రీనివాసులు, సీనప్ప, నాగేంద్ర, విక్రం టైలర్ ఈశ్వర్,రమేష్ ,బలరాం,వెంకట లక్ష్మమ్మ,క్లస్టర్ ఇంచార్జిలు నాగరాజు, నాగరాజు,ప్రధాన కార్యదర్శిలు,రంగేగౌడ్ , పులయ్య,తెలుగు యువత తిమ్మరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రి,హాస్పిటల్ కమిటీ మెంబర్ డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, కట్టా మున్సిపల్ మాజీ చైర్మన్ సుబ్బరాయుడు ,కిషోర్ , మార్కెట్ బాబు , గంగాధర్, వైబి నాగరాజు,రమేష్ , రవి, ఈశ్వర్ ,డీలర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు పటిష్టమైన పునాది



కె ఆర్ ట్రస్ట్ అధినేత కళ్యాణ్ రెడ్డి.

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 20.

రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పటిష్టమైన పునాది అని కె ఆర్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి వెల్లడించారు.ఆదివారం శిరసనంబేడు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళికృష్ణారెడ్డి నివాసం వద్ద జన్మదిన వేడుకలు చేపట్టారు. తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు, కె. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కళ్యాణ్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలోనే రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కచ్చితంగా పూర్తి చేసేటట్లుగా పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య,యువత కుంపటి సునీల్, చెంచు కృష్ణ, నరసింహులు, మదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

కర్నాటి రవీందర్ రెడ్డి, టిడిపి సంగం మండల అధికార ప్రతినిధి.

సంగం స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

గ్రామీణ ప్రాంతాల్లోని పేద మధ్యతరగతి ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సంగం మండల టిడిపి అధ్యక్షులు కర్నాటి రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం, సంగంలోని జగన్ ప్రథమ చికిత్సకేంద్రం ఆవరణమునందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, (ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నెల్లూరు వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడినది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, ముఖ్యఅతిథిగా పాల్గొన్న కర్నాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో తమ శరీరంలోని రుగ్మతలను సమయానికి చూపించుకోలేక అనారోగ్యం బారిన పడుతున్నారని, అటువంటి వారికోసం నెల్లూరులోని సూపర్ స్పెషాలిటి హాస్పిటల్స్ సహకారంతో ప్రముఖ వైద్య నిపుణులు గ్రామాలకు విచ్చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి డాక్టర్ మాదాల వెంకట తరుణ్, జనరల్ లాప్రోస్కోపిక్,ఎండోస్కోపిక్ సర్జన్.



ఈ సందర్భంగా డాక్టర్ మాదాల వెంకట తరుణ్ మాట్లాడుతూ సీజనల్ గా వచ్చే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుత రోజుల్లో వేసవిని దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు తీసుకుంటూ వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ముఖ్యంగా వడదెబ్బ (సన్ స్ట్రోక్), అతిసార వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవిలో నీళ్లు, పళ్ళ రసాలు, కొబ్బరి నీరు, మజ్జిగ, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కనీసం రోజుకు 15 గ్లాసులు నీళ్లు తాగాలని, మండు వేసవిలో, తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా బయట తిరగరాదన్నారు. రోడ్లమీద అమ్మే కలుషిత ఆహారం తినరాదన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చి, చల్లని నీటితో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని, ఫ్యాన్ గాలి, చల్లని గాలి తగిలేలా ఉంచాలన్నారు. ఈ శిబిరం నందు కీళ్లు, ఎముకలు, నరములకు మరియు సాధారణ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినారు. అనంతరం పి.హెచ్.పి సభ్యులు డాక్టర్ మాదాల వెంకట తరుణ్, డాక్టర్ దుగ్గినబోయిన వెంకటేశ్వర్లును శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ ఉపాధ్యక్షుడు షేక్ సత్తార్, ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి జి.జగన్మోహన్ రావు, పి.మహేష్, టి.బాలకృష్ణ, కే.పెంచలలక్ష్మి, వి.అనిత తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

టిడిపి శ్రేణుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

నారా చంద్రబాబు నాయుడుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు చేసుకున్న టిడిపి శ్రేణులు

కాణిపాకం ఏప్రిల్ 20 స్వర్ణ సాగరం

కాణిపాకం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఆదివారం ఉదయం ఈ వేడుకలకు పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన 75 కేజీల భారీ కేక్ ను కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, కాణిపాకం దేవస్థానం మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఐరాల జెడ్పిటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, చిత్తూరు పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, మాజీ జెడ్పీటీసీ లతాబాబు నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదనరావు మరియు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.







# ఘనంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు

ఐరాల ఏప్రిల్ 20 స్వర్ణ సాగరం



ఐరాల మండలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మన్యం నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు, ఆదివారం ఐరాల మండలంలో అభివృద్ధి ప్రదాత, నవ్యాంధ్ర నిర్మాత, అపరభగీరథుడు , నిత్య కృషీ వలుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఐరాల మండలం పాటూరు సంత గేట్ నందు ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు, యువనాయకుడు భగవాన్ చౌదరి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ పొలకల సంత గేట్ లో రైతు ల నుంచి ఏటువంటి గేట్ వసూలు చేయడం జరగదు అని అది ఆంధ్ర ప్రదేశ్ నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా అందరికి శుభవార్తతో తెలియజేస్తున్నాం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మునిశ్వర్ రెడ్డి, గుర్రప్ప నాయుడు, చిన బుజ్జి నాయుడు, జయచంద్ర నాయుడు, సతీష్ చౌదరి, జగదీష్, సోమశేఖర్ నాయుడు,రాజు,కృష్ణమూర్తి,జలీల్ బాషా, దయనంద నాయుడు, గణపతి, కుమార్, చరణ్, రాజేష్ చౌదరి, మండలంలోని జనసేన నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



బడుగు వెంకటేశ్వర్లు

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

పొగాకు పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం హనుమంతునిపాడు మండల కార్యదర్శి బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మండలంలోని దాసల్లపల్లి గూడూరి రాజారావు దళిత రైతు గట్ల వెంకటేశ్వర్ రెడ్డి %ది% బాలకృష్ణ లో పండించినటువంటి పొగాకుతో పొగాకు బర్లీ పొగాకు కూట గుండ్ల గ్రామంలో కోటికల రవి బైన బోయిన బాలరాజు బైనబోయిన శ్రీను దొడ్డి చింతల హాజీపురం సీతారాంపురం గ్రామాలు ఈ సందర్భంగా పరిశీలించినట్లు తెలిపారు. వీరు మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో పొగాకు రైతులు సరైనటువంటి ధర కల్పించడం వలన నష్టాల నుండి బయటపడినారని కానీ ఈ సంవత్సరం నాకు పంట పండించిన రైతులకు అపారమైన నష్టం వాటిల్లుతుందని దీనికి ప్రభుత్వమే ప్రధాన కారణమని తెలిపినారు సరైనటువంటి మార్కెట్ ధర కల్పించలేకపోవడం గత సంవత్సరంతో పోల్చుకుంటే ధరలు పూర్తిస్థాయిలో పడిపోవడం అధికారులు బయ్యర్లు కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు బర్లీ పొగాకు కాల్చేటి పొగాకు రెండిటికీ భారీగా ధరలు తగ్గించారని ఆరోపించారు ఒక ఎకరం పొగాకు సాగు చేయాలంటే సుమారు లక్ష రూపాయలు ఖర్చుతో కూడుకున్న పనిని రైతులు తెలిపినారన్నారు ప్రకృతి సహకరిస్తే ఎకరములో పది క్వింటాలు దిగుబడి వస్తుందని ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే నిలబడితేనే చేతికి పొగాకు వస్తుందన్నారు.ఈ సంవత్సరం దిగుబడి తగ్గటంతో పాటు రేటు కూడా తగ్గిపోవడంతో రైతుల్లో ఆందోళన మొదలైందని తెలిపారు పొగాకుబేళ్లను గిట్టుబాటు రాకపోవటంతో రైతులు ఇండ్లలో పెట్టుకొని గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు.ఈ ప్రాంతంలో ప్రధానమైనటువంటి పొగాకు పంట రైతులుకు ఆశాజనకంగా ఉండగా కేవలం ఈ సంవత్సరం మాత్రమే రైతులు దివాళి తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు రైతుల దగ్గర పంట ఉన్నంతకాలం దాన్యమైన పొగాకైనా మిర్చి అయిన గిట్టుబాటు కల్పించడం లేదని ప్రభుత్వమే బాధ్యత తీసుకొని కొనుగోలు చేయడం లేదని దళారులు ఈ సందర్భాన్ని అదునుగా చేసుకొని ధర పూర్తిస్థాయిలో తగ్గించి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు దేశంలో ప్రతి ఉత్పత్తికి తన సరుకు ధర నిర్ణయించుకునే అధికారం ఉత్పత్తిదాడుకి ఉంటుందని కానీ రైతుకు మాత్రం తన పండించిన పంటకు ధర నిర్ణయించే హక్కు లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తపరిచారు. ప్రభుత్వం వెంటనే దృక్యం చేసుకొని గిట్టుబాటు ధర కల్పించకపోతే రైతులను సమీకరించి పొగాకు బోర్డు దగ్గర ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కాణిపాకం దేవస్థానంలో ఒక్క రోజు నిత్యాన్నదానంకు శ్రీకారం చుట్టిన పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్







## నారా చంద్రబాబు పేరు మీదుగా తొలి విరాళం రూ.1,01,123 అందజేసిన జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు

**కాణిపాకం ఏప్రిల్ 20 స్వర్ణసాగరం**

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో తిరుమల తరహాలో ఒక్క రోజు నిత్య అన్నదాన పథకానికి పూతలపట్టు శాసనసభ్యులు కలికి మురళీ మోహన్ ఆదివారం శ్రీకారం చుట్టారు. ముందుగా వరసిద్ధి వినాయక స్వామి వారిని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ దర్శించుకున్నారు. అనంతరం ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా కాణిపాకం ఆలయంలో శాసనసభ్యులు ఆధ్వర్యంలో మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదనరావు నారా చంద్రబాబు పేరు మీదుగా ప్రత్యేక అర్చన, ప్రత్యేక అభిషేకాలు, శ్రీ లక్ష్మీ గణపతి హెూమాలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు నాయుడు పేరుపై వేద పండితులు ఆశీర్వాదం చేసారు. నేటి నుండి కాణిపాకం దేవస్థానంలో ఒక్క రోజు నిత్యాన్నదాన పథకాన్ని విరాళాల సేకరణను మురళీమోహన్ ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా ఒక్కరోజు నిత్యా న్నదాన పథకానికి రూ.1, 01,123 తొలి విరాళాన్ని ఐరాల మండలం జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు దంపతులు మురళీమోహన్ కి, ఈవో పెంచల కిషోర్ కి అందజేశారు. ఒక్కరోజు నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేసిన సుచిత్ర కన్నయ్య నాయుడు దంపతులను ఆయన అభినం దించారు. అనంతరం వేద విద్యను అభ్యసించి ఎటువంటి ఉపాధి లేకుండా ఉన్న వేదపండితులకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతని అందజేశారు. అనంతరం కాణిపాకం అన్నదాన సత్రంలో భక్తులకు మురళీమోహన్ , ఐరాల జడ్పిటిసి సుచిత్ర కన్నయ్య నాయుడు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రసంగిస్తూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో తిరుమల తరహాలో ఒక్క రోజు నిత్య అన్నదాన పథకాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఒక్కరోజు విరాళంతో దాతల పేరున అన్నదానం జరగడం ఆధ్యాత్మిక సేవలో భాగంగా నిలుస్తుంది అన్నారు. ఈ పథకానికి శ్రీకారం చుట్టడం ద్వారా మా నియోజకవర్గం ప్రజలే కాదు, రాష్ట్రంలోని భక్తులందరూ ఒక్క రోజు నిత్యాన్నదాన పథకంలో పాలు పంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పథకానికి తొలి విరాళం అందజేసిన ఐరాల జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు దంపతులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఈవో పెంచల కిషోర్, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, మాజీ కాణిపాకం సర్పంచ్ మధుసూదనరావు, చిత్తూరు పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, మాజీ జెడ్పీటీసీ లతాబాబు నాయుడు, మరియు నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గోన్నారు.

# ముఖ్యమంత్రి పుట్టినరోజు ఘనంగా జరుపుకున్న తెలుగు తమ్ముళ్లు



## ఎన్టీఆర్ కూడలి లో భారీ కేక్ కట్ చేసి పంచిన టీడీపీ సభ్యులు

**రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 20**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని రేణిగుంట పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభి కలిసి పెద్ద ఎత్తున పట్టణ ఎన్టీఆర్ విగ్రహ కూడలి వద్ద భారీ కేక్ కట్ చేసి అందరికీ ముఖ్యమంత్రి పుట్టిన రోజు మిఠాయి తో నోటి ని తీపుచేసారు. దీని తో పాటు తమ అభిమాన ముఖ్యమంత్రి సంక్షేమం కోసం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు తోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, డీ పుష్పనాథం, కన్నన్ రెడ్డి, నవాబ్, కొరియర్ రవి, సుమన్ తదితరుల పాల్గొన్నారు.

# అనంతపురంలో అంబరాన్నంటిన చంద్రన్న75వ జన్మదిన వేడుకలు



## 75అడుగుల భారీ కటౌట్ కు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యేలు, ఎంపీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు దగ్గుబాటి, ఎం.ఎస్.రాజు

**మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 20**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, విజనరీ అండ్ డైనమిక్ లీడర్ నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు అనంతపురం పట్టణంలో అంబరాన్ని అంటాయి. అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన చంద్రబాబా జన్మదిన వేడుకలతో అనంతపురం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలుగుతమ్ముళ్లు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీతో అనంతపురం పట్టణం దద్దరిల్లింది. స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటితో పాటు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ,జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివ యాదవ్ ఈ కార్యక్రమాల్లో పాల్గొనడంతో తెలుగు తమ్ముళ్లలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఆద్యంతం జనజాతరను తలపించేలా విజనరీ లీడర్ చంద్రబాబు జన్మదిన వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే దగ్గుబాటి అనంతపురం పట్టణంలో ఏర్పాటు చేసిన 75అడుగుల భారీ కటౌట్ కు ఎం.ఎస్.రాజుతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన వేడుకలను ఆనందంగా నిర్వహించారు. కేక్ ను ఒకరికొకరు తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబుకి ఎమ్మెల్యేలతో పాటు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో పెద్దఎత్తున తెలుగు తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాలనా దక్షులు నారా చంద్రబాబు నాయుడు



## తోటపల్లి గూడూరు జన్మదిన వేడుకల సందర్భంగా వక్తలు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి పాలనా దక్షునిగా వక్తలు కొనియాడారుమండల కేంద్రంలోని సచివాలయంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు స్థానిక నేత మన్నెం జితేంద్ర గౌడ్, మన్నెం మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి మరియు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చిత్రపటాలకు పాదాభిషేకం జరిపారు కేక్ కట్ చేసి బాణాసంచాతో వేడుకలు జరుపుకున్నారు. మొదట ఊరేగింపుగా స్థానిక ఆలయంలో పూజలు నిర్వహించారుకూటమిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి సీనియర్ నాయకులు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రైతు నేత రాధాకృష్ణ నాయుడు నరుకూరు ఎంపిటిసి కొనతం రఘుబాబు గోపిరెడ్డి వెంకటేశ్వర్లు జనసేన నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు వెంకటాచలం ఏఎంసి డైరెక్టర్ వాణి భవాని నాయుడు

# ఎల్లమ్మ ముత్యాలమ్మ విరుపాక్షమ్మ గంగమ్మకు ప్రజలు

**బంగారుపాళ్యం.స్వర్ణ సాగరం.ఏప్రిల్ 20**



బంగారు పల్లెం మండల పరిధిలోని నలగాంపల్లి గ్రామంలో గ్రామ దేవతలు అయిన ఎల్లమ్మ ముత్యాలమ్మ విరుపాక్షమ్మ గంగమ్మ తల్లులకు చిత్తూరు జిల్లా పార్లమెంటు టిడిపి ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు అభిషేకాలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్న మాజీ ఎంపీపీ సుచిత్ర జయప్రకాష్ తల్లి మల్లిక మరియు స్వర్గీయ ఎన్ పి బాలరాజు నాయుడు సతీమణి శ్యామలమ్మలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించాలని గ్రామదేవతలకు పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి జనార్ధన్ గౌడ్, నలగాంపల్లి బిసి యువ నాయకుడు వెంకటేష్, గ్రామ పెద్దలు చంద్రయ్య శెట్టి,వార్డు మెంబర్ సావిత్రమ్మ, జగదీశ్వరి,జానకమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఓణీల ఫంక్షన్ కార్యక్రమం

**గుడిబండ స్వర్ణ సాగరం ఏప్రిల్ 20**



గుడిబండ మండలం కల్లురోప్పం గ్రామం వట్టేప్ప గారి లక్ష్మీనారాయణ కుమార్తె ఓణీల ఫంక్షన్ తన స్వగృహం నందు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి బంధువులు పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. ఈ శుభకార్యక్రమానికి హాజరు అయినా బంధువులకు లక్ష్మీనారాయణ భోజనాలు ఏర్పాటు చేసి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో బంధువులు మాలేగౌడ్, అంజలి, విజయకుమార్, మంజునాథ్, రత్నమ్మ అన్నదమ్ములు పాల్గొన్నారు.

# సీఎం పుట్టినరోజు కనుక మెగా డీఎస్సీ

## సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ.

**పెళ్ళకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 20.**

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, రాష్ట్ర అభివృద్ధిని సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ వెల్లడించారు. ఆదివారం సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను కొత్తూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణము నందు పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలకు పేదలకు దుస్తులు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా 75 ఏళ్ల వయసులో కూడా యువకుడిలా పనిచేస్తూ అటు రాజధాని నిర్మాణం, ఇటు పోలవరం ప్రాజెక్టు పనులు చక చకా చేయిస్తూ రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరును ప్రశంసించారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు వివరించారు.

**మండల టిడిపి అభివృద్ధికి వెన్నెముక సంచి కృష్ణయ్య: మాజీ ఎంపీ నెలవల....**

ఒకప్పుడు వైకాపాకు కంచుకోటగా ఉన్న మండలంలోని 24 పంచాయతీలలో టిడిపి కేడర్ ను సమాయత్త పరుస్తూ 2024 ఎన్నికల్లో భారీ మెజారిటీని అందించడంలో పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య కృషి ఎనలేనిదని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న నాయకులను, కార్యకర్తలను ఏకతాటిపై నడిపిస్తూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నట్లు కృష్ణయ్య సేవలను కొనియాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఉత్సాహంతో మండలంలోని అన్ని ప్రాం తాల్లో తెలుగుదేశం జెండా సగర్వంగా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, స్వర్ణముఖి సిస్టం ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు శేఖర్ నాయుడు, మాధవరెడ్డి, బెన్నీ, పోలయ్య పరుశురాం, మురళి నాయుడు, సిద్ధుల నాయుడు, మదన్మోహన్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, చంద్ర, సురేష్, రమణయ్య, సుబ్రహ్మణ్యం, చంద్రయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు.

### సూళ్లూరుపేట ఎమ్మెల్యే చేతుల మీదుగా పేదలకు అన్నదానం.

### టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పండుగులా జరుపుకున్న టిడిపి శ్రేణులు.

స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఏప్రిల్ 20 :



నిత్యం ప్రజా సేవలో నిమగ్నమౌతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో కార్యదర్శి ఏజీ కిషోర్ పర్యవేక్షణలో టిడిపి శ్రేణులు చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు చీరలు పంపిణీ చేస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఆస్పత్రి సిబ్బందికి ఆమె చేతుల మీదుగా చీరలు పంపిణీ చేసి నిరుపేదలకు అన్నదానం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చంద్రబాబు విజన్ ఎంతో గొప్పదని కొనియాడారు.నిరంతర శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఆయన అడుగుజాడల్లో తాము నడుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

మడకశిర మండలం భక్తరహళ్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు వాలంటీర్ పురుషోత్తం వివాహం స్వర్ణలత అనే వధువుతో భక్తరహళ్లి శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో అంగరంగ వైభవంగా వివాహం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈరలక్కప్పను పురుషోత్తం వారి కుటుంబ సభ్యులు పూలమాల శాలువాలతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్ తదితర స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప



మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

మణురు గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు అశ్వర్థ నారాయణ జయమ్మ కుమారుడు లక్ష్మీనరసింహ వయస్సు 27 ఈనెల 12వ తారీకు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. అందువలన ఈరోజు తన స్వగ్రామమైన మణురు గ్రామంలో వైకుంఠ సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొని లక్ష్మీనరసింహ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ , మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు, నరేష్ రెడ్డి, సతీష్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

బంగారుపాలెం.స్వర్ణ సాగరం.ఏప్రిల్ 20



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచి పెట్టాట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు రొట్టె పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు,పార్టీ కార్యదర్శి జనార్ధన్ గౌడ్,చిత్తూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొకా ప్రకాష్ నాయుడు,కొకా హరి,క్లస్టర్ ఇంచార్జి ధరణి నాయుడు,హేమచంద్ర నాయుడు,సూరి నాయుడు,సురేంద్ర, నాయుడు,కొడిటి శివ,సంక్రాంతిపల్లి హరి,నలగాంపల్లి బిసి నాయకుడు వెంకటేష్, తెలుగుయువత రమేష్, గిరి,తుంబ గురుస్వామి యాదవ్,బోడబండ్ల వెంకట ప్ప,అశోక్, జాకిర్ హుసేన్, దేవాయణి,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విలుకానిపల్లి లోచంద్రబాబు జన్మదిన వేడుకలు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 20



మండలంలోని విలుకానిపల్లిలో స్థానిక సర్పంచ్ గోపిరెడ్డి పావని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు చలివేంద్ర నిర్వహించారుఈ కార్యక్రమాలలో స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఈఛలెడ్డి గ్రామంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో సమావేశం అయినా ఎస్ ఎల్ ఈరలకప్ప

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 20



మడకశిర మండలం చత్రం పంచాయతీ ఈచలేడ్డి గ్రామంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులతో సమావేశమైన మడకశిర నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీకి సంబంధించిన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుంచి పార్టీని బలపేతం చేసేది కార్యకర్తలేనని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కష్టపడి పార్టీని బలోపేతం చేసి రాబోవు ఎన్నికలలో మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొక్కసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం అని తెలియజేసారు. అదేవిదంగా వచ్చేది మన ప్రభుత్వమేనని మన పార్టీలో ఇప్పటినుండి కష్టపడిన ప్రతి నాయకులను, కార్యకర్తలను గుర్తించి పార్టీలో మంచి గుర్తింపు ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కావున గ్రామస్థాయిలో మన పార్టీలో వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు కూడా పార్టీకి సంబందించిన ఎ కార్యక్రమం చేయాలన్న ఉమ్మడిగా కలసికట్టిగా చేసుకుందామని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఏ సమస్య వచ్చినా వారికి అండగా ఉండి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇస్తున్నాను అని ఈరలక్కప్ప తెలియజేసారు. అనంతరం స్థానిక నాయకులు ఈరలక్కప్ప ను పూలమాల శాలువాతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజు,స్థానిక సర్పంచ్ తిప్పన్న, మంజునాథ్ సికిందర్, హనుమంతరాయప్ప, గంగాధర్,చౌడప్ప,రమేష్,అశ్వత్ తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరదయ్యపాలెంలో ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు



వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 20

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణంలో మండల అధ్యక్షులు యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సిద్దలయ్య స్వామి గుడిలో సిఎం చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు జరిపించారు.తదుపరి వరదయ్య పాలెం బస్టాండ్ వద్ద టీడీపీ నాయకులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వరదయపాలెం మండల అధ్యక్షులు యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో లో పొందుపరిచిన పథకాలన్నీ చంద్రన్న ఒక్కొక్కటిగా అమలు పరచుకుంటూ వస్తున్నారని అదేవిధంగా యువతకు ఉపాధి కలిగించే విధంగా మెగా డీఎస్సీ విడుదల చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు చంద్రబాబు అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 21

సీఎం చంద్రబాబు దార్శనికుడైన నాయకుడని ఏపీ ని తన దూర దృష్టితో అభివృద్ధి చేయుటకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. కనిగిరి అమరావతి గ్రౌండ్ లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలును కేక్ కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అన్ని రంగాల్లో దూసుకు పోతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు బేరి పుల్లారెడ్డి ఫిరోజ్ టీడీపీ నాయకులు మహిళాలు కార్యకకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మ హత్య

కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 21



ఉరి వేసుకొని యువకుడు ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన కనిగిరిలోని భోయపాలెంలో జరిగింది.భోయపాలెంకు చెందిన మండ్లా రామకృష్ణ మధ్యానికి బానిసై మానసికమైన వ్యాధితో భాధపడుతున్నాడు. గతం లో 3సార్లు ఆత్మహత్యత్ననికి ప్రయత్నించ్చాడు. ఆదివారం ఇంట్లో ఎవ్వరు లేని సమయం లో ఉరి వేసుకొని చనిపోయారు. దీనికి కనిగిరి ఎస్సై శ్రీరామ్ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది

మడకశిర స్వర్ణ సాగరం ఏప్రిల్ 20



మడకశిర నియోజకవర్గం టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్న మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అన్న ఆదేశాల మేరకు కల్లుమర్రి బస్టాండ్ నందు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం సర్పంచ్ గంగమ్మ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కూటమి సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.

## భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 20.



ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు ప్రాంతాల్లో ఉన్న క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో ఆదివారం ఈస్టర్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సమాధుల తోటలకు వెళ్లి సమాధులకు ప్రత్యేక పూజలు చేసి ప్రార్థనలు చేశారు. చర్చిలలో ప్రత్యేక క్రైస్తవ గీతాలను ఆలపించి ఏసుక్రీస్తు ప్రభువు పునరుద్ధానం గురించి వివరించారు. మానవాళి రక్షణ కోసం శిలువ యాగం అయిన యేసు ప్రభువు వాగ్దానం ప్రకారం మూడో రోజు లేచి మరణాన్ని చేయించారని పేర్కొన్నారు. పలు మందిరాల్లోని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘ కాపరులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఆరెస్సెస్ శతజయంతి సందర్భంగా స్వయం సేవకుల పథసంచలనం

వి.కోటస్వర్ణ సాగరంఏప్రిల్ 20:



చిత్తూరు జిల్లా వీకోట మండలం హిందూ ఐక్యతే ధ్యేయంగా 1925లో మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో డా.కేశవ బలిరాం హెడ్గేవార్(డాక్టర్జీ) చే ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్). సంస్థ ప్రారంభమై వంద సంవత్సరాలు పూర్తవుతున్న శుభసందర్భంగా వికోట పట్టణంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన స్వయంసేవకుల పథసంచలనం ఆసాంతం ఉత్సాహంగా సాగింది. మార్కెట్ యార్డు నుంచి దుర్గానగర్ మీదుగా వేణుగోపాల స్వామి ఆలయం దాకా సాగిన పథసంచలనం భారత్ మాతాకీ జై అనే నినాదాలతో హోరెత్తించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆంగ్లేయుల-మహ్మదీయుల దుష్టపాలనతో అత్యంత విలువైన భారత సంపద కొల్లగొట్టబడిందని వాపోయారు. ఆరెస్సెస్ ప్రారంభికులు డాక్టర్జీ ఆశయసాధనైన భారత దేశాన్ని విశ్వగురువు స్థానాన్ని నిలబెట్టే ప్రయత్నానికి ఐక్యతే సాధనమని తెలిపారు.ప్రపంచంలో మరే సంస్థా విజయవంతంగా వంద సంవత్సరాలు పూర్తిచేసుకోలేదని, ఏ సహాయంలేకుండా స్వయం ఆధారిత స్వచ్ఛంద సంస్థ ఆరెస్సెస్ మాత్రమేనని గుర్తుచేశారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే ప్రయత్నం ఆరెస్సెస్ ఎప్పుడూ చేస్తోందని తెలిపారు.మన ఐక్యతే మన బలమని ప్రతిచోటా ఐక్యతతోనే జవాబివ్వాలని స్వయంసేవకులను కోరారు.వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశంలోని ప్రతి గ్రామంలోనూ నిత్యశాఖను జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆరెస్సెస్ కార్యవాహ హరికృష్ణ, ప్రాంత కుటుంబ ప్రభోదన్ ప్రభాకర్ రాజు, కృష్ణమూర్తి, కుమార్ ,ధనుంజయ్ రెడ్డి ,శరవణ ,వికోట ,రామకుప్పం, బైరెడ్డిపల్లి మండలాలకు చెందిన స్వయంసేవకులు, పురప్రముఖులు ,ఆలయ ధర్మకర్త సీతారామయ్య, మైందాల రామచంద్రుడు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

### గ్రామాల్లో పేరుకుపోయిన పారిశుధ్యం - అటకెక్కిన అభివృద్ధి

### పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 20**

స్థానిక సంస్థలకు సకాలంలోఎన్నికలు నిర్వహించనందున,వాటి కాల పరిమితి దాటి రెండో సంవత్సరం నడుస్తున్నదని,ప్రస్తుతం గ్రామాలలో స్థానికంగా ప్రజాప్రతినిధులు లేకపోవడం వలన, గ్రామాలలో డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం, పారిశుధ్యం పేరుకు పోయి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు.ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో పారిశుధ్యం పేరుకుపోయి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, జవాబుదారితనం లేకుండా పోయిందని,గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఉంటే ప్రజలు వారిని మంచినీటి గురించి పారిశుధ్యం గురించి ప్రశ్నించే వారని ఇప్పుడు ఎవరిని అడగాలో అర్థం కాక,ప్రజలు దుర్గంధ భరిత జీవితం గడుపుతున్నారని ఆయన అన్నారు.ఈ ప్రభుత్వం కూడా పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా కేవలం నెలకు 8 వేల రూపాయలు చొప్పున ఇస్తూ,అవి కూడా నెల నెల ఇవ్వకుండా నాలుగు నెలలకు 6 నెలలకు ఒకసారి ఇస్తూ వారిని కూడా ఇబ్బంది పెడుతు న్నారని,అదే ప్రజాప్రతినిధులు ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని ఆయన అ న్నారు. మండలంలోని,సర్వారం గ్రామం లో,అక్కడ ఉన్న యువకులు ఆ గ్రామం లో నెలకొన్న





పారిశుద్ధ్య పరిస్థితులను అధికారులు,నాయకులకు అర్థం అయ్యేలా,మండలం లోని అన్ని వాట్సాప్ గ్రూపులలో పెట్టడం జరిగిందని,స్వాతంత్రం వచ్చిన 80 సంవత్సరాల తర్వాత కూడా ఈ పరిస్థితి నెలకొనడం మనందరికీ సిగ్గుచేటు అని ఆయన అన్నారు. మండల స్థాయి అధికారులైన జోక్యం చేసుకొని, రానున్న వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకొని,మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా,పారిశుధ్యం పేరుకపోకుండా,వెంటనే చర్యలు తీసుకొని,ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఆయన అధికారులను కోరారు.స్థానిక సంస్థలను కూడా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతోటో,మరో పేరుతోనో,ఎన్నికలు వాయిదాల మీద వాయిదాలు వేయకుండా,స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించి,స్థానికంగా ప్రజలకు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండేలా,ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# హుజూర్ నగర్ లో ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదినం వేడుకలు



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 20**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలో వైభవంగా పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర పార్టీ నాయకులు ముత్తినేని సిదేశ్వరావ్,రాష్ట పార్టీ నాయకులు చాగండి వెంకటేశ్వరరావు,తెలుగు యువత రాష్ట అధికార ప్రతినిధిలు షేక్ అలీ,గార్లపాటి శ్రీనివాస్ మరియు రాష్ట వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకుల ఆధ్వర్యంలో ఎం ఆర్ ఓ ఆఫీస్ ఎదుట కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం చంద్రబాబు నాయుడు పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడు ప్రపంచంలోనే విజన్ ఉన్న అరుదైన నాయకుడు.పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన . రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశిస్తున్నాం"అన్నారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల అంజయ్య గౌడ్,రామ జోగి, ఎలక వెంకటేశ్వర్లు, ఉండేటి సతీష్,పాశం శివ,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలి




విచారణ గురువు ఫాదర్ మరయ్య

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 20**

క్రీస్తు తన జీవితం మరణం మరియు పునరుత్థానం ద్వారా ప్రేమ,నిస్వార్థత,త్యాగం,క్షమా గుణాలను ప్రపంచానికి అందించిన దార్శి నికుడని విచారణ గురువు ఫాదర్ మరయ్య తెలిపారు.ఆదివారం ఈస్టర్,క్రీస్తు పునరుత్థాన పర్వదినాన్ని హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చ్ లో ప్రత్యేక దివ్య పూజా బలి సమర్పనతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ మరయ్య ఈస్టర్ సందేశాన్ని వివరిస్తూ క్రీస్తు తన ప్రాణాలను అర్పించడం ద్వారా,సమస్త మానవాళి తమ పాపాల నుండి,వారి కర్మల నుండి విముక్తి పొందేలా అత్యున్నత త్యాగం చేశారని అన్నారు.సిలువపై మరణం పొంది,తిరిగి పునరుత్థానం ద్వారా మరణంపై విజయాన్ని సాధించి ఈ లోకానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని అన్నారు. మనందరికీ ప్రసాదించబడిన కృపకు కృతజ్ఞత చూపాలన్నారు.క్రీస్తు బోధనలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టి,ఆయన చూపిన సన్మార్గంలో నడవాలని తెలిపారు.ఈ ఆరాధనలో సిస్టర్స్ సుపీరియర్ గాలి సుందరి,పుష్ప,బాల సుందరి,అధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# దేశానికి చంద్రబాబు సేవలు అవసరం





### హుజూర్ నగర్ లో ఘనంగా చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఏప్రిల్ / 20**

భావితరాలకు ఈ భారతదేశానికి చంద్రబాబు నాయుడు సేవలు ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.ఆదివారం చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని శాంతి స్థూపం సెంటర్ లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.కేక్ కట్ చేసి పండ్లు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలను సమాన దృష్టితో చూస్తూ ఎల్లప్పుడూ విద్య, ఉద్యోగం,వైద్య,ఆర్థిక,రాజకీయ రంగాలలో రాణించాలని తపించే నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,ఏడుకొండల వెంక టేశ్వర స్వామి ఆశీస్సులతో తెలంగాణ ప్రాంతంలో కూడా తన సేవలు విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్ము గాని వెంకటేశ్వర్లు గౌడ్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ,మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు బానోతు నాగేశ్వరరావు నాయక్,28వ వార్డు ఇన్చార్జి మేకల పెద్ద వెంకటేశ్వర్లు,తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ నాయకులు పోలగాని సురేష్ గౌడ్,టిఎన్ టియుసి పట్టణ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్,గుడెపు రాములు, సామ్రాజ్యం,వెంకన్న నాయక్, సోమ్లు నాయక్ దస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడల ఘనంగా సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు




**శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: (ఏప్రిల్ 20)**

సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన పురస్కరించుకుని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోనే కాకుండా శ్రీ రంగరాజపురం మండలంలోని వాడవాడల నాయకులు కార్యకర్తలు కలిసి వజ్రోత్సవ జన్మదిన జరుపుకున్నారు. ఆదివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ కార్యాలయాలలో పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు విఎం రాహుల్ కొత్తపల్లి మెట్ట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు సూరి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం. అలాగే చేకూరి వారి ఇండ్లు గ్రామంలో తెలుగు తల్లి సేవాసమితి అధ్యక్షుడు పైనేని మురళి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసే అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ధనుంజయ నాయుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పుల్లూరు కాసులోని మండల పార్టీ టిడిపి కార్యాలయంలో బండమనేని జయశంకర్ నాయుడు మండల పార్టీ అధ్యక్షుడు జిల్లా కార్యవర్గ నిర్వహణ కార్యదర్శి రాజశేఖర్ నాయుడు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.

# ఘనంగా చంద్రబాబు 75 వ పుట్టినవేడుకలు




**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 20:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నవ్యాంధ్ర నిర్మాత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా బైరెడ్డిపల్లి చెక్ పోస్ట్ కూడలి నందు మండల పార్టీ అధ్యక్షులు బి ఎమ్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో భారిగా పాల్గొన్నారు ..


# అలరించిన దుర్యోధన వధ

**శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: ఏప్రిల్ ((20)**



మండలంలోని ఎస్ మఠం గ్రామంలో వెలసిన ధర్మరాజుల గుడి ఆవరణంలో, గత 18 రోజులుగా జరుగుతున్న మహాభారత యజ్ఞం లో భాగంగా ఆఖరి రోజున దుర్యోధన కథ ప్రేక్షకులను అలరించింది. ఈ సందర్భంగా దుర్యోధన పాత్రధారిగా కిరణ్, భీముడు పాత్రధారుగా అశోకులు ప్రేక్షకులను ఆహ్లాదపరిచింది. తదనంతరం సాయంత్రం ద్రౌపతి ధర్మరాజుల అగ్నిగుండ ప్రవేశం జరిగింది. ఇంతటితో మహాభారత యుద్ధం పూర్తయిందిని నిర్వాహకులు తెలిపారు.

# ఈస్టర్ పండగ వేడుకలలో మాజీ డిప్యూటీ సీఎం

**శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: ఏప్రిల్ (20)**

మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49. కొత్తపల్లి మిట్ట గ్రామంలో సీఎస్ఐ చర్చి లో పాస్టర్ రెవ. అన్బుదాస్ మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి ఘన స్వాగతం పలికి ఆశీర్వదించారు.ఈస్టర్ పండగ వేడుకల సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన వైకాపా యువ నాయకుడు శ్యామ్ ఆధ్వర్యంలో సీఎస్ఐ చర్చి నుండి కొత్తపల్లి గ్రామానికి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ కుటుంబ సభ్యులతో కాసేపు కబుర్ల చెప్పుకుంటూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మణి, గురవారెడ్డి కుప్పయ్య , జనార్ధన్ స్కైలా రెడ్డి , యేసు రత్నం, యుగంధర్ శేషాద్రి ధరణి కుట్టి నీలమ్మ ధరణి ఆబురు కిరణ్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేఅమర్



### కామిదొడ్డి, తీర్థం గంగమ్మ జాతర్లలో పాల్గొన్న ఎమ్మెల్యే

**స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఏప్రిల్ 20:-**

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలంలో ఆదివారం జరిగిన అమ్మవారి పూజలలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని తీర్థం గ్రామంలో మూడేళ్ళకోసారి అత్యంత వైభవంగా జరిగే శ్రీశ్రీ ధనకోటి గంగమ్మ జాతర ఆదివారం ఘనంగా జరిగింది. జాతరకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని వేడుకున్నారు. అదేవిధంగా పెద్ద చల్లారిగుంట పంచాయతీ పరిధిలోని శ్రీ కామిదొడ్డి గంగమ్మ జాతర సైతం కన్నుల పండుగగా సాగింది. మండల టీడీపీ నేతలతో కలసి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి చల్లని చూపు మనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి లతో పాటు గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డిపాళెంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవం



### - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ

**కోవూరు, స్వర్ణసాగరం, జూన్ 12**

: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఎంతో ఉత్సాహంగా జరిగాయని బుచ్చి నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు.ఈ సందర్భంగా పార్క్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పడకలు పంపిణీ చేశామని, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆమె వివరించారు.ఈ సందర్భంగా మోర్ల సుప్రజ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసాన్ని సరిదిద్ది, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని ఆమె పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టుతో పాటు నదుల అనుసంధానం వంటి గొప్ప కార్యక్రమాలతో రైతులకు ఎంతో మేలు జరిగిందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని మోర్ల సుప్రజ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం.వి శేషయ్య, రూరల్ అధ్యక్షుడు బత్తల హరికృష్ణ, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్ట సుబ్రహ్మణ్యం నాయుడు, కౌన్సిలర్లు రహమత్, రాచూరి సత్యనారాయణ, తాళ్ల వైష్ణవి, మల్లారెడ్డి, టిడిపి నేతలు దొడ్ల కోదండరామిరెడ్డి, వింజం రామానాయుడు, దుగ్గిశెట్టి హరినాథ్, సునీల్, మైనారిటీ నాయకులు షబ్బీర్, సందాని, అక్తర్, సుభాని, రహమత్ తదితరులు పాల్గొన్నారని ఆమె తెలిపారు.

# చలివేద్రం ప్రారంభించినఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

**కనిగిరి స్వర్ణ సాగరం ఏప్రిల్ 21**




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్ర అభివృద్ధి ప్రధాత సీఎం చంద్రబాబు అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 75వ వేడుకలు పామూరు మండలము రావిగుంటపల్లిలోటీడీపీ నాయకులుతో కలసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డిచలివేంద్ర ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# చాన్నాళ్ల తర్వాత పోస్ట్ పెట్టిన మహేశ్



హీరో మహేశ్ బాబు ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. కొన్నిరోజుల క్రితం ఒడిశాలో షూటింగ్ పూర్తి చేసుకుని వచ్చాడు. ఆ వెంటనే తన కుటుంబంతో కలిసి ఇటలీ ట్రిప్ వేశాడు. తాజాగా తిరిగి హైదరాబాద్ వచ్చేశాడు. ఈ క్రమంలోనే తల్లి గురించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. మహేశ్ బాబుకు తల్లి ఇందిరా దేవి అంటే ఎంతిష్టమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కానీ 2022లో ఆమె చనిపోవడం మాత్రం మహేశ్ కి తీరనిలోటు అని చెప్పొచ్చు. తర్వాత సందర్భం వచ్చిన ప్రతిసారి ఆమెని గుర్తుచేసుకుంటూ ఉంటాడు. తాజాగా ఆదివారం (ఏప్రిల్ 20) ఆమె పుట్టినరోజు సందర్భంగా మహేశ్ బాబు లవ్లీ పోస్ట్ పెట్టాడు. మాటల్లో చెప్పలేనంతగా నిన్ను మిస్ అవుతున్నా అమ్మ.. హ్యాపీ బర్త్ డే అని అమ్మతో కలిసి ఉన్న ఓ ఫొటోని మహేశ్ బాబు పోస్ట్ చేశాడు. దీనికి అతడి అభిమానులు తెగ కామెంట్స్ పెడుతున్నారు. తల్లినే కాదు కుటుంబానికి మహేశ్ చాలా ప్రాధాన్యమిస్తాడు. అయితే షూటింగ్ లో ఉంటాడు. లేదంటే ఫ్యామిలీతో ఎక్కువ సమయం గడిపుతూ కనిపిస్తుంటాడు. అందుకే ఏడాదిలో రెండు మూడు సార్లు కూతురు సితార కొడుకు గౌతమ్, భార్య నమ్రతతో కలిసి మహేశ్ ట్రిప్స్ కి వెళ్తూనే ఉంటాడు. ఇక రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న సినిమా విషయానికొస్తే.. ?అడవుల బ్యాక్ డ్రాప్ లో జరిగే అడ్వెంచరస్ కథతో దీన్ని తీస్తున్నారు. మహేశ్ తోపాటు ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మే 31న గానీ లేదా అంతకుముందే మూవీ గురించి అనౌన్స్ మెంట్ ఉండొచ్చని తెలుస్తోంది.



# ఉపేంద్ర పోషించిన అలాంటి పాత్ర చేయాలని ఉంది

సంపూర్ణేశ్‌బాబు సంజోశ్ అన్నదమ్ములుగా నటించిన సినిమా 'సోదరా' ఆర్తి, ప్రాచి బన్సాల్ హీరోయిన్లు. మన్మోహన్ మేనంపల్లి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సంపూర్ణేశ్ బాబు, సంజోశ్ తాజాగా మీడియాతో మాట్లాడారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. "అన్నదమ్ముల అనుబంధాన్ని వెండితెరపై ఆవిష్కరించే చిత్రమిది. ఇది నా గత చిత్రాల తరహాలో ఉండదు. అన్నగా బాధ్యత కలిగిన పాత్రలో నటించాను. నా వ్యక్తిగత జీవితానికి ఈ సినిమా ఎంతో దగ్గరగా ఉంటుంది. ఈ పాత్రలో యాక్ట్ చేయడానికి మొదట కాస్త ఇబ్బందిపడ్డా. పాత్రలోనే జీవించాలనే కారణంతో ఈ సినిమా పూర్తయ్యే వరకూ ఇతర ప్రాజెక్ట్‌లు చేయలేదు. వినోదంతోపాటు అన్ని రకాల భావోద్వేగాలతో సాగే చిత్రమిది. 'హృదయ కాలేయం'లో ఉన్న కామెడీ మాత్రం ఉండదు. 'హృదయ కాలేయం' లాంటి సినిమాలు ఎందుకు చేయడం లేదని చాలా మంది అడుగుతున్నారు. అయితే ఆ స్థాయికు తగ్గ కథలు దొరకడం లేదు. ఈ మధ్య కథలు విన్నాను. కానీ పెద్దగా నచ్చలేదు. ఈ చిత్రాన్ని మించిన కామెడీ కథ దొరికితే చేస్తా. 'ఏ'లో ఉపేంద్ర పోషించిన లాంటి పాత్ర చేయాలని ఉంది" అని తెలిపారు. ఈ సినిమా ప్రతి ఒక్కరిని అలరిస్తుందని సంజోశ్ తెలిపారు. ఇలాంటి మంచి కథలో భాగం కావడం ఆనందంగా ఉందన్నారు.



# 'సూర్యాపేట్ జంక్షన్'రిలీజ్ డేట్ ఫిక్స్

ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్'. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ ఈ నెల 25న థియేటర్ లలో విడుదల కాబోతుంది. ప్రముఖ నటుడు అభిమన్యు సింగ్ కీలక పాత్రలో నటించారు. గ్లోబల్ సినిమాస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా తెలుగు రాష్ట్రాలలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ...ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ కు డిజిటిల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రీసెంట్ గా రిలీజైన "మ్యాచింగ్.. మ్యాచింగ్" సాంగ్ తో పాటు టీజర్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా చాలా సహజంగానే ఉంటాయి. ఈ నెల 25న రిలీజ్ అయ్యే ఈ సినిమాను థియేటర్ లలో చూసి మీరందరూ మమ్మల్ని అదరిస్తారని ఆశిస్తున్నాను." అని అన్నారు. ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... "మా సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈ నెల 25న ఆంధ్రా, తెలంగాణాలలో గ్లోబల్ సినిమా డిస్ట్రిబ్యూషన్ లో విడుదల కావడం ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా సునీల్ గారికి, రాంమోహన్ గారికి ధన్యవాదాలు తెలుపుతున్నాం. మా సూర్యాపేట్ జంక్షన్ సినిమాని థియేటర్ లలో ప్రతి ఒక్కరూ చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని అన్నారు.



# నేను కమెడియన్ కాదు.. ఆ సినిమా చేసి తప్పు సిగరెట్లు అందుకే మానేశా!

ప్రియదర్శి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన తొమ్మిదేళ్లలోనే తనకంటూ పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు. మొదట్లో హీరో స్నేహితుడిగా చిన్నచిన్న పాత్రలు చేసుకుంటూ పోయిన అతడు ప్రస్తుతం కథానాయకుడిగా సినిమాలు చేస్తున్నాడు. కోర్ట్‌తో సంచలన విజయాన్ని సాధించిన ప్రియదర్శి సారంగపాణి జాతకంతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 25న విడుదల కానుంది.

ఎంజాయ్ చేస్తున్నానంతే..

ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ప్రియదర్శి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. ప్రియదర్శి మాట్లాడుతూ.. నా తొమ్మిదేళ్ల ప్రయాణాన్ని చూసి నేను పూర్తిగా సంతృప్తి చెందలేదు. ఇంకా కూడా ఏదో చేయాలన్న తపన ఉంది. కాకపోతే ఈ జర్నీని ఎంజాయ్ చేస్తున్నాను. ఏమవ్వాలో తెలియదు కానీ ఎలా ఉండకూడదో మాత్రం బాగా తెలుసు.

నేను కమెడియన్ కాదు

అయితే నన్ను నేను కమెడియన్ అనుకోలేను. ఎందుకంటే సత్య, వెన్నెల కిశోర్‌లా కామెడీ చేయలేను. ఆ విషయం నాకు తెలుసు. నేను కమెడియన్ అవుతానని ఇండస్ట్రీలోకి రాలేదు. కోట శ్రీనివాసరావు, ప్రకాశ్‌రాజ్‌లను చూసి వీళ్లలా యాక్టింగ్ చేయాలనుకువాడిని. ఇన్నేళ్ల కెరీర్‌లో నేను తీసుకున్న మంచి నిర్ణయం కోర్ట్ సినిమా ఒప్పుకోవడమే! మిఠాయి సినిమా చేయడం చెత్త నిర్ణయంగా భావిస్తాను.

పొరపాట్ల నుంచే నేర్చుకోగలం

ఎందుకంటే ఈ సినిమాను నేను మనస్ఫూర్తిగా ఒప్పుకోలేదు. అటు దర్శకుడు కూడా పూర్తిగా మనసు పెట్టి తీయలేదు. సినిమాలు ఎలాంటివి చేయాలి? ఎలాంటివి చేయకూడదు? అన్న విషయం నేర్పించింది మిఠాయి సినిమానే.. ఇలాంటి పొరపాట్లు చేయడం వల్ల ఎంతో నేర్చుకోగలం. ఉదాహరణకు గతంలో నేను చాలా సిగరెట్లు తాగేవాడిని. దానివల్ల వచ్చే ఇబ్బందులు తెలుసుకున్నాను కాబట్టే మానేశాను అని ప్రియదర్శి చెప్పుకొచ్చాడు.

సినిమా

ప్రియదర్శి.. 2016లో వచ్చిన టెర్రర్ సినిమాతో వెండితెరపై రంగప్రవేశం చేశాడు. తొమ్మిదేళ్ల ప్రయాణంలో 50కు పైగా సినిమాలు చేశాడు. కమెడియన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, హీరోగా తన ప్రయాణం కొనసాగిస్తున్నాడు. పెళ్లిచూపులు, బలగం, మల్లేశం, 35:చిన్న కథ కాదు, మంగళవారం, కోర్ట్ వంటి పలు హిట్ చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యాడు.




## అభిమాన స్టార్ నుంచి గిఫ్ట్ పొందిన మోహన్‌లాల్

తాను ఎంతగానో అభిమానించే వ్యక్తి, ఫుట్‌బాల్ క్రీడాకారుడు, అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సి నుంచి ప్రత్యేక కానుక పొందారు మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ మెస్సీ నుంచి అందుకున్న కానుకను చూపిస్తూ ఎక్స్ వేదికగా ఆయన తాజాగా పోస్ట్ పెట్టారు. గిఫ్ట్ ప్యాక్ తెరుస్తున్న క్షణం తన హృదయం ఆనందంతో నిండిందని ఆయన పేర్కొన్నారు. "జీవితంలోని కొన్ని క్షణాలు మాటల్లో చెప్పలేనివిగా అనిపిస్తాయి. అవి జీవితాంతం మనతోనే ఉంటాయి. అలాంటి మధుర క్షణాలనే ఈరోజు నేను ఆస్వాదిస్తున్నా. గిఫ్ట్ బాక్స్ తెరుస్తున్న సమయంలో మెస్సీ సంతకం చేసి ఉన్న జెర్సీ చూసి నా హృదయం ఒక్కసారిగా ఆశ్చర్యంతో నిండిపోయింది. అంతేకాదు, ఆ జెర్సీపై ఆయన స్వయంగా నా పేరు రాసి పంపారు. క్రీడాకారుడిగానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆయన్ని ఎంతగానో అభిమానించే నాలాంటి వ్యక్తికి ఇది చాలా ప్రత్యేకమనే చెప్పాలి. నా ఆప్త మిత్రులు రాజీవ్, రాజేశ్ లేకుండా ఇలాంటి అద్భుతమైన క్షణాలను నేను పొందేవాడిని కాదు. కాబట్టి వారిద్దరికీ ధన్యవాదాలు" అని మోహన్‌లాల్ తెలిపారు. ఈ కానుకను తాను జీవితాంతం పదిలపరచుకుంటానని చెప్పారు. సినిమాల విషయానికి వస్తే.. మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించిన 'ఎల్ 2: ఎంపురాన్' గత నెలాఖరులో విడుదలైంది. స్టీఫెన్ గట్టుపల్లి పాత్రలో మోహన్‌లాల్ యాక్టింగ్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆయన 'తుడరుమ్' కోసం వర్క్ చేస్తున్నారు. ఏప్రిల్ 25న ఇది విడుదల కానుంది.